


# ఎల్లో సింగం
YELLOW SINGAM

డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 320 | పేజీలు 13 | వేల 4/- | సోమవారం 10 నవంబర్ 2025

# అనారోగ్యమే.. నిజమైన పేదరికం

"అనారోగ్యమే నిజమైన పేదరికం... ఆరోగ్యమే అసలైన సంపద," అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ప్రాధాన్యం అని, ప్రతి ఆంధ్రవాసి ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలనే లక్ష్యంతో 'హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ' దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. గుంటూరు జిల్లా పెదకాకానిలో శంకర ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సూపర్ స్పెషాలిటీ ఐ కేర్ సెంటర్‌ను ప్రారంభించిన అనంతరం సీఎం ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. పేదలకు వెలుగు పంచుతూ, మానవ సేవకు అంకితమై ఉన్న శంకర ఆస్పత్రి సేవలు దేశానికి ఆదర్శమని ప్రశంసించారు. "ఆరోగ్యం లేకుండా ఆస్తులు, హోదాలు, డబ్బు ఏవీ పనికిరావు... అందుకే ప్రజారోగ్యమే మా మొదటి ప్రాధాన్యం," అని సీఎం స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్య రక్షణ కోసం యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ, డిజిటల్ 'సంజీవని' సెంటర్ల ద్వారా సమగ్ర వైద్య సేవలు అందిస్తామన్నారు. పేదలకు సేవ చేసే ఇలాంటి నిస్వార్థ సంస్థలకు ఎల్లప్పుడూ ప్రభుత్వ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.

- అందుకే ప్రజల ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యం
- హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ మా నినాదం
- పేదలకు ఉచిత నేత్ర చికిత్సలతో 50 ఏళ్ల సేవ
- ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య భీమా
- శంకర ఐ హాస్పిటల్ - సేవకు కొత్త ప్రమాణం
- పెదకాకాని శంకర సూపర్ స్పెషాలిటీ ఐ కేర్ ప్రారంభించిన సీఎం
- కంటి వెలుగు పంచి జీవితాలను మార్చిన శంకర
- "సంజీవని" డిజిటల్ హెల్త్ సెంటర్లతో ఆరోగ్య విప్లవం
- పేదలకు నిస్వార్థంగా సేవ చేసే సంస్థలకు సహకరిస్తామని సీఎం హామీ

## నితీష్ + మోదీ లీడర్‌షిప్..

# బీహార్ భవిష్యత్తుకు మార్గదర్శకులు



- వికసిత్ భారత్ లక్ష్య సాధనలో బీహార్ కీలకం: లోకేష్ పిలుపు
- శాంతి, అభివృద్ధి, సమృద్ధి కోసం ఎన్‌డీఏ కొనసాగింపు అవశ్యం
- ఏపీ అనుభవం.. బీహార్ పాఠం: పరిశ్రమలు, విద్యా రంగం అభివృద్ధి కోసం
- ప్రతి ఇంటికి ఉద్యోగం హామీ కాదు, నిజమైన అభివృద్ధి కోసం ఎన్‌డీఏ
- రాష్ట్రాలు బలంగా ఉంటేనే దేశం బలంగా ఉంటుంది
- జంగిల్ రాజ్ నుంచి అభివృద్ధి రాజ్ దిశగా - నితీష్ నాయకత్వంలో బీహార్ మార్పు
- డబుల్ ఇంజిన్ ప్రభుత్వంతో కేంద్ర సహకారం
- మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు, కొత్త అవకాశాలు
- బీహార్ యువతకు విజన్, సమర్థత, స్థిరత్వం కావాలి: లోకేష్
- పాట్నాలో విలేకరుల సమావేశంలో మాట్లాడిన మంత్రి లోకేష్

## బీహార్‌లో ఎన్‌డీఏ విజయం కోసం లోకేష్-ప్రధాన్ జోడీ!

- ధర్మేంద్ర ప్రధాన్‌కు మంత్రి లోకేష్ అభినందనలు
- హర్యానా, ఒడిశా విజయాల అనుభవం బీహార్ పాఠం
- ముఖ్య నేతల పర్యటనలు, యువతకు పిలుపు: బీహార్ భవిష్యత్తు

**పాట్నా/బీహార్, నవంబర్ 9(ఎల్లో సింగం):**
కేంద్ర విద్యాశాఖ మంత్రి, బీహార్ బీజేపీ ఎన్నికల ప్రచారకర్త ధర్మేంద్ర ప్రధాన్‌తో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ ఆదివారం పాట్నాలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ బీహార్‌లో ఎన్‌డీఏ విజయం కోసం ప్రధాన్ నిరంతరం శ్రమిస్తున్నారని స్పష్టం చేశారు. గతేడాది హర్యానా, ఒడిశా ఎన్నికల్లో భాజపా విజయానికి ప్రధాన్ కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. నారా లోకేష్ అన్నారు, "బీహార్‌లో మరోసారి ఎన్‌డీఏ సర్కారం ఏర్పాటు కాగలదనే నమ్మకం ఉంది. ప్రధాన్ చేస్తున్న నిర్మాణాత్మక కృషి, మార్గదర్శకత్వం రాష్ట్ర అభివృద్ధికి దోహదం చేస్తాయి." ఈ కార్యక్రమంలో మంత్రి లోకేష్ వెంట ఎంపీలు సానా సతీష్, గంటి హరీష్,



కలిశెట్టి అప్పలనాయుడు పాల్గొన్నారు. భవిష్యత్‌లో బీహార్ అభివృద్ధికి మరియు ఎన్‌డీఏ విజయానికి ఈ భాగస్వామ్య కృషి కీలకంగా ఉంటుందనే నమ్మకాన్ని లోకేష్ వ్యక్తం చేశారు.


### మానవ-ఏనుగుల ఘర్షణ తగ్గించేందుకు

## 'హనుమాన్' ప్రాజెక్ట్

- ప్రాజెక్టు పకడ్బందీగా అమలు చేయాలి
- ప్రత్యేక కాలపరిమితి, కార్యాచరణ అవసరం
- రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లించాలి
- ఏనుగుల సంచారంపై సమాచారం ప్రజలకు అందాలి
- హనుమాన్ ప్రాజెక్టు వివరాలు తెలుసుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్






# అనారోగ్యమే నిజమైన పేదరికం










- అందుకే ప్రజల ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యం
- హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ మా నినాదం
- పేదలకు ఉచిత నేత్ర చికిత్సలతో 50 ఏళ్ల సేవ
- ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య భీమా
- శంకర ఐ హాస్పిటల్ - సేవకు కొత్త ప్రమాణం
- పెదకాకాని శంకర సూపర్ స్పెషాలిటీ ఐ కేర్ ప్రారంభించిన సీఎం
- కంటి వెలుగు పంచి జీవితాలను మార్చిన శంకర
- “సంజీవని” డిజిటల్ హెల్త్ సెంటర్లతో ఆరోగ్య విప్లవం
- పేదలకు నిస్వార్థంగా సేవ చేసే సంస్థలకు సహకరిస్తామని సీఎం హామీ

**గుంటూరు జిల్లా, నవంబర్ 9(ఎల్లో సింగం):** అనారోగ్యమే నిజమైన పేదరికమని, అందుకే ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గుంటూరు జిల్లా పెదకాకాని శంకర కంటి ఆస్పత్రిలో సూపర్ స్పెషాలిటీ ఐ కేర్ కేంద్రాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఐదు దశాబ్ధాలుగా శంకర ఆస్పత్రి పేదలకు ఉచిత కంటి పరీక్షలు, ఆపరేషన్లు చేస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతోందని ముఖ్యమంత్రి అన్నారు. శ్రీ కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామీజీ ఆధ్వర్యంలో నడుస్తున్న శంకర కంటి ఆస్పత్రి లో నూతన భవన నిర్మాణ ప్రారంభోత్సవంలో పాల్గొనటం అదృష్టంగా భావిస్తున్నానని, నిస్వార్ధంగా సేవలు చేసే ఇలాంటి సంస్థలకు ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని ముఖ్యమంత్రి తెలిపారు.

## దృష్టిని ప్రసాదిస్తూ మానవాళికి అద్భుతమైన సేవ

‘మానవ సేవనే మాధవ సేవ అని నమ్ముతుంది కాబట్టే...కంచి పీఠం దేశ వ్యాప్తంగా కంటి ఆస్పత్రులు స్థాపించి పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తోంది. జగద్గురు శ్రీ ఆది శంకరాచార్యులు స్థాపించిన కంచి పీఠం ఆది నుంచి హిందూ ధర్మ పరిరక్షణకు పాటుపడుతోంది. అందులో భాగంగానే ఆది శంకరాచార్యులు దేశంలోని నాలుగు ప్రాంతాల్లో నాలుగు పీఠాలను స్థాపించారు. హిందూ ధర్మాన్ని తిరిగి బలమైన శక్తిగా మలిచారు. 1977లో ప్రారంభమైన శంకర కంటి ఆస్పత్రి సామాన్యులకు సైతం నేత్ర చికిత్సలను అందుబాటులోకి తెచ్చింది. త్వరలో జరిగే స్వర్ణోత్సవ కార్యక్రమానికి నేను హాజరవుతాను. 50 ఏళ్ల వ్యవధిలో దేశవ్యాప్తంగా 10 రాష్ట్రాల్లో 14 ఐ హాస్పిటల్స్ నిర్మించడం సాధారణ విషయం కాదు. ఇప్పటి వరకు 30 లక్షల మందికి ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు, 70 లక్షల మంది చిన్నారులకు కంటి పరీక్షలు చేయడం గొప్ప విషయం. ఈ ఆస్పత్రుల్లో రోజుకి సగటున 750 ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేస్తున్నారు. దేశవ్యాప్తంగా 2,268 మంది సిబ్బంది పనిచేస్తుంగా 2,576 పడకలు ఉన్నాయి. ఇంత గొప్ప సేవా కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహిస్తున్న శంకర ఆస్పత్రిని మనస్పూర్తిగా అభినందిస్తున్నాను. 2003 నుంచి గుంటూరులోని శంకర కంటి ఆస్పత్రి సేవలు అందిస్తోంది. ఈ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఇప్పటికి 4 లక్షలకు పైగా ఉచిత కంటి శస్త్రచికిత్సలు, 9 లక్షల మందికి పరీక్షలు నిర్వహించారు. 300 పడకల సామర్థ్యంతో, రోజుకు 2,500 నుంచి 3,000 వరకు రోగులకు సేవలు అందిస్తున్నారు. రెయిన్‌బో ప్రోగ్రామ్ ద్వారా ప్రత్యేకంగా పిల్లల కంటి ఆరోగ్యంపై దృష్టి పెట్టడాన్ని అభినందిస్తున్నాను. శంకర యొక్క గ్రామీణ సేవా ప్రాజెక్ట్ ‘గిఫ్ట్ ఆఫ్ విజన్’ కింద ఇప్పటివరకు 32,000కు పైగా కంటి శిబిరాలు నిర్వహించడం వారి సేవా గుణానికి నిదర్శన’మని సీఎం చంద్రబాబు అన్నారు.

## పేదలకు సేవ చేసే సంస్థలకు ఎల్లప్పుడూ సహకారం

‘జగద్గురు శ్రీ ఆది శంకరాచార్య ఆకాంక్షించినట్టు పేదరికం లేని సమాజమే లక్ష్యంగా ముందుకెళ్తున్నాం. రాష్ట్రంలో అందరూ ఆరోగ్యంగా ఉండాలి. ఆరోగ్యాన్ని మించిన సంపద మరొకటి లేదు. ఆరోగ్యం లేకుండా డబ్బు, హోదా, ఆస్తులు, బంగ్లాలు, కార్లు ఉన్నా ఉపయోగం ఏమీ లేదు. అందుకే ప్రజారోగ్య సంరక్షణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నాం. వినూత్నంగా యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ తెస్తున్నాం. ప్రతి ఒక్కరికీ రూ. రెండున్నర లక్షల ఆరోగ్య భీమా, ఒక్కో కుటుంబానికి రూ. 25 లక్షల వరకు విలువైన వైద్య సేవలు ఈ పాలసీ కింద అందిస్తాం. టాటా సంస్థ సహకారంతో డిజిటల్ నెర్వ్ సెంటర్ ‘సంజీవని’ కేంద్రాలు త్వరలో రాష్ట్రమంతటా ఏర్పాటు చేస్తాం. ఐదు కోట్ల రాష్ట్ర ప్రజల హెల్త్ రికార్డులు ఆన్ లైన్‌లో పెడుతున్నాం. ప్రివెంటివ్, క్యూరేటివ్ విధానంలో ఆరోగ్యాంధ్ర ప్రదేశ్‌కు ప్రయత్నాలు చేస్తున్నాం. రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ రూపొందిస్తున్నాం. ప్రజల ఆరోగ్యం కాపాడడానికి శంకర కంటి ఆస్పత్రి సేవలను స్వాగతిస్తున్నాను. ఇలాంటి ప్రతిష్టాత్మక సంస్థలతో కలిసి పనిచేయడానికి రాష్ట్రం ప్రభుత్వం సిద్దంగా ఉంది. పేదలకు సేవ చేసే ఇలాంటి సంస్థలకు మా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

## కంచి కామకోటి పీఠం సేవలు అద్వితీయం

‘ఆధ్యాత్మికంగా భక్త జనావళి శ్రేయస్సు కోసం కృషి చేస్తున్నారు. ధర్మం, జ్ఞానం, సేవ మూల సిద్ధాంతాలుగా శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామీజీ పీఠాన్ని కొనసాగిస్తున్నారు. సామాజికంగాను పేదలను, ఆపన్నులను ఆదుకునేందుకు కంచి కామకోటి పీఠం విశేషంగా పని చేస్తోంది. సామాన్యులకు సైతం నేత్ర చికిత్సలు అందుబాటులోకి తెచ్చిన శంకర ఐ హాస్పటల్... 1977లో ఈ సేవా ఉద్యమాన్ని ప్రారంభించింది. త్వరలో స్వర్ణోత్సవంలో అడుగుపెడుతోంది. సేవే పరమావధిగా భావించే శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామీజీ మార్గదర్శకత్వంలో శంకర ఫౌండేషన్ మరింత ఉజ్వలంగా ఉండాలని కోరుకుంటున్నాను’ అని సీఎం అన్నారు. అంతకుముందు ఆస్పత్రిలోని శంకర ఆస్పత్రిలోని పలు విభాగాలను సీఎం చంద్రబాబు సందర్శించి వాటి వివరాలు తెలుసుకున్నారు. శంకర ఐ ఫౌండేషన్ ద్వారా నిర్వహిస్తున్న సర్జరీలు, ఐ బ్యాంక్ ద్వారా చేస్తున్న సేవలను ముఖ్యమంత్రికి నిర్వాహకులు వివరించారు. అనంతరం సీఎం చంద్రబాబుకు శాలువా తంజావూరు పెయింటింగ్‌ను ఆస్పత్రి నిర్వాహకులు బహుకరించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యేలు, శంకర ఐ ఫౌండేషన్ ప్రతినిధులు హాజరయ్యారు.



## నితీష్ + మోదీ లీడర్‌షిప్..

# బీహార్ భవిష్యత్తుకు మార్గదర్శకులు




- ❑ వికసిత్ భారత్ లక్ష్య సాధనలో బీహార్ కీలకం: లోకేష్ పిలుపు
- ❑ శాంతి, అభివృద్ధి, సమృద్ధి కోసం ఎన్‌డీఏ కొనసాగింపు అవశ్యం
- ❑ ఏపీ అనుభవం.. బీహార్ పాఠం: పరిశ్రమలు, విద్యా రంగం అభివృద్ధి కోసం
- ❑ ప్రతి ఇంటికి ఉద్యోగం హామీ కాదు, నిజమైన అభివృద్ధి కోసం ఎన్‌డీఏ
- ❑ రాష్ట్రాలు బలంగా ఉంటేనే దేశం బలంగా ఉంటుంది: లోకేష్ పిలుపు
- ❑ జంగిల్ రాజ్ నుంచి అభివృద్ధి రాజ్ దిశగా - నితీష్ నాయకత్వంలో బీహార్ మార్పు
- ❑ డబుల్ ఇంజిన్ ప్రభుత్వంతో కేంద్ర సహకారం
- ❑ మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు, కొత్త అవకాశాలు
- ❑ బీహార్ యువతకు విజన్, సమర్థత, స్థిరత్వం కావాలి: లోకేష్
- ❑ పాట్నాలో విలేకరుల సమావేశంలో మాట్లాడిన మంత్రి లోకేష్



**పాట్నా/బీహార్, నవంబర్ 9(ఎల్లో సింగం):** వికసిత్ భారత్ లక్ష్యసాధనలో బీహార్ పాత్ర చాలా కీలకమైంది.. బీహార్ సర్వతోముఖాభివృద్ధికి మరోమారు ఎన్‌డీఏను గెలిపించాల్సిందిగా ఆ రాష్ట్ర ప్రజలకు, యువతకు ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బీహార్ వెళ్లిన లోకేష్... ఆ రాష్ట్ర రాజధాని పాట్నాలో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... తాను ఆంధ్రప్రదేశ్ మంత్రిగా ఇక్కడకు రాలేదు.. బాధ్యతాయుతమైన భారతీయుడిగా ఇక్కడకు వచ్చానన్నారు. బీహార్ లో జరగబోయే ఈ ఎన్నిక భారత రాజకీయాల్లో ఎంతో కీలకమైనది. బీహార్ యువత మరోమారు ఎన్‌డీఏని ఎందుకు గెలిపించాలో చెప్పడానికే ఇక్కడకు వచ్చాను. మూడు కారణాలతో ఇక్కడ ప్రజలు ఎన్‌డీఏని గెలిపించాలి. ఆంధ్రప్రదేశ్‌లో 2019లో ఒక్క ఛాన్స్ పేరుతో వైసీపీ ప్రభుత్వానికి అవకాశం ఇవ్వడం వల్ల శాంతిభద్రతలు క్షీణించి పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోయాయి. దానివల్ల మా రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. అటువంటి పరిస్థితులు బీహార్‌లో తెచ్చుకోవద్దని ఈ రాష్ట్ర యువతకు విజ్ఞప్తి చేస్తున్నా. బీహార్ అభివృద్ధి కోసం ఎన్‌డీఏను మరోమారు గెలిపించాలి. బీహార్‌లో మూడు కారణాల వల్ల ఎన్‌డీఏని గెలిపించాల్సిన అవసరం ఉంటూ వాటిని మంత్రి లోకేష్ వివరించారు.

1. లీడర్ షిప్ ట్రాక్ రికార్డు– స్వచ్ఛమైన, అవినీతి రహిత పాలన కోసం ఎన్‌డీఏని గెలిపించాలి. ప్రధానమంత్రి నరేంద్రమోదీ బీహార్ రూపురేఖలు మార్చేశారు. బీహార్‌లో నాని (నరేంద్ర మోదీ, నితీష్ కుమార్) నాయకత్వం ఉంది. ఏపీలో నరేంద్ర మోదీ, చంద్రబాబు నాయుడు నాయకత్వం ఉంది. విజన్, సమర్థతతో వారు పాలన చేస్తున్నారు. ప్రధాని మోదీ వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించడంలో బీహార్ పాత్ర చాలా పెద్దది. బీహార్ ఆర్థిక వ్యవస్థను ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే ఆయన లక్ష్యం.

2. డబుల్ ఇంజన్ సర్కారు – బీహార్, ఆంధ్రప్రదేశ్‌లో ఎన్‌డీఏ భాగస్వామ్య ప్రభుత్వాలు ఉండటం వల్ల కేంద్రబడ్జెట్‌లో భారీగా నిధులు లభిస్తున్నాయి. మౌలిక సదుపాయాలు, విద్యాసంస్థలకు కేంద్రం సహకరిస్తోంది. అంతేగాక కేంద్రం తీసుకునే విధానపరమైన నిర్ణయాల్లో రాష్ట్రాల్లో ఎన్‌డీఏ భాగస్వామ్య పక్షాల భాగస్వామ్యం ఉంటుంది. వివిధ పరిశ్రమలు రావడానికి కేంద్రం మద్దతు లభిస్తుంది. ఎన్‌డీఏ ప్రభుత్వంలో శాంతిభద్రతలు ఉండటంతో పెద్దఎత్తున అభివృద్ధి సాధించడానికి ఆస్కారమేర్పడుతుంది.

3. ప్రభుత్వాల కొనసాగింపు చాలా ముఖ్యం– గుజరాత్, ఒడిశా రాష్ట్రాలు ప్రభుత్వాల కొనసాగింపు వల్ల పెద్దఎత్తున అభివృద్ధి సాధించాయి. బీహార్‌లో జంగిల్ రాజ్ పాలన పోయి నితీష్ కుమార్ ప్రభుత్వం వచ్చాక శాంతిభద్రతలు బాగుండటంతో పాట్నా ఎంతో అభివృద్ధి సాధించిందని బీహార్ ఇండస్ట్రీ అసోసియేషన్ నాయకులు చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో మా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతి ఇంటికి ఒక పారిశ్రామికవేత్త నినాదం ప్రకటించారు. అందుకు తగ్గట్టుగానే మైక్రో, స్మాల్, మీడియం పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహిస్తున్నారు.

బీహార్‌లో ఒక పార్టీ ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తామని చెబుతోంది. ఆచరణ సాధ్యం కాని హామీలను బీహార్ యువత నమ్మవద్దు. ఎన్‌డీఏ భాగస్వామిగా చెబుతున్నాం. రాష్ట్రాలు బలంగా ఉంటేనే భారతజాతి బలోపేతమవుతుంది. ప్రధాని మోదీ బీహార్ రూపురేఖలు మార్చేశారు. డబుల్ ఇంజన్ సర్కారు కారణంగానే బీహార్, ఏపీలకు కేంద్రంనుంచి పెద్దఎత్తున నిధులు లభిస్తున్నాయని మంత్రి లోకేష్ చెప్పారు. విలేకరుల సమావేశంలో బీహార్ స్టేట్ మీడియా విభాగం హెడ్, ఎమ్మెల్సీ సంజయ్ మయూక్, పార్లమెంటు సభ్యులు సానా సతీష్, గంటి హరీష్, మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహరావు, తదితరులు పాల్గొన్నారు.





# మానవ, ఏనుగుల ఘర్షణ నివారణ

## జంతువుల సంరక్షణకు 'హనుమాన్'

- ◆ హనుమాన్ ప్రాజెక్టును పకడ్బందీగా అమలు చేయాలి
- ◆ ప్రత్యేకమైన కాలపరిమితి, కార్యాచరణ అవసరం
- ◆ రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లించేలా చూడాలి
- ◆ ఏనుగుల సంచారంపై ఎప్పటికప్పుడు సమాచారం ప్రజలకు చేరాలి
- ◆ హనుమాన్ ప్రాజెక్టు వివరాలను ఆసక్తిగా తెలుసుకున్న ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్





చిత్తూరు ఎల్లో సింగం

మానవులు, ఏనుగుల మధ్య సంఘర్షణను నివారించడంతో పాటు సరికొత్త సాంకేతికతతో అటవీ జంతువులకు సంరక్షణ చేపట్టేందుకు రాష్ట్ర అటవీశాఖ రూపొందించిన 'హనుమాన్' (%ఎఘుశ్రీఱఅస్త్ర ౨ాఅఎ చీబతీబతీఱఅస్త్ర ఖఅఊం టశీతీ వీశీఅఊశీతీఱఅస్త్ర, ౨ాఱఎ డ చీబతీంఱఅస్త్ర శీట ఔఱశ్రీఎశ్రీఱటవ%) ప్రాజెక్ట్ వివరాలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు తెలుసుకున్నారు. 11 అంశాలతో కూడిన ఈ ప్రాజెక్ట్ ను అటవీశాఖ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శ్రీ పవన్ కళ్యాణ్ గారికి వివరించారు. హనుమాన్ ప్రాజెక్ట్ లోని ప్రతి అంశాన్ని ఆసక్తిగా విన్న శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రాజెక్టుని ముందుకు తీసుకువెళ్లడానికి అంశాల వారీగా నిర్దుష్ట కాలపరిమితి అవసరం అన్నారు. జంతువుల సంచారానికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసేందుకు వీలుగా అధునాతన టెక్నాలజీతో కొత్త యాప్ ను రూపొందించి మార్చి 3వ తేదీలోపు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. హనుమాన్ ప్రాజెక్టుని ముందుకు తీసుకువెళ్లే అంశంపై అటవీశాఖతో పాటు పంచాయతీరాజ్, వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులను సమన్వయం చేసుకోవాలని సూచించారు. దీనిపై చర్చించేందుకు నవంబర్ 3వ వారంలో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ.. "మానవులు, జంతువుల మధ్య సంఘర్షణను తగ్గించేందుకు తీసుకుంటున్న చర్యల్లో భాగంగా రాష్ట్ర అటవీ శాఖ రూపొందించిన హనుమాన్ ప్రాజెక్టు బాగుంది. అయితే ప్రాజెక్టులోని ప్రతి అంశాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు కాల పరిమితి పెట్టుకోవాలి. ఏనుగులతో తీవ్రంగా దెబ్బ తింటున్న పంటల స్థానంలో ప్రత్యామ్నాయాలు ఎలా? దానికి రైతులు ఎలా ఒప్పించాలనే అంశాలపై దృష్టి సారించాలన్నారు. చిత్తూరు జిల్లాలో మామిడి తోటలు ఎక్కువ. అలాంటి వాటికి ఏనుగులు ఎక్కువగా ఆకర్షితమవుతున్నాయి. ఆ పంటల్లో మార్పులు తీసుకువస్తే రైతుల ఆదాయంపై ఎలాంటి ప్రభావం ఉంటుంది అనే అంశాలపై సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలి. తేనెటీగల పెంపకం, ఎకో టూరిజం అభివృద్ధి వంటి ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలపై దృష్టి సారించాలి. ఈ అంశంపై నవంబర్ మూడో వారంలో నిర్వహించే సమీక్షలో కూలంకషంగా చర్చిద్దాము.

**ప్రత్యేక యాప్ సిద్ధం చేయండి**

మానవ, వన్య ప్రాణి సంఘర్షణను తగ్గించేందుకు ఇప్పటికే అమల్లో ఉన్న గజ ప్రజా యాప్ స్థానంలో నూతన సాంకేతికతో ప్రత్యేక యాప్ ని సిద్ధం చేయండి. తమ పరిసర ప్రాంతాల్లో సంచరించే జంతువులు సమాచారం ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసేలా ఆ యాప్ ఉండాలి. ఏనుగులకి ప్రత్యేక రేడియో కాలర్ వ్యవస్థ ఏర్పాటు చేసేందుకు కేంద్రం నుంచి అనుమతి వచ్చినట్టు అధికారులు తెలిపారు. ఏనుగుల సంచారం ఏ ప్రాంతంలో ఎక్కువగా ఉంది? గుంపులుగా తిరిగే ఏనుగులతో పాటు ఒంటరి ఏనుగులు సమాచారం కూడా తెలిసేలా చూడండి. సాంకేతికతను వినియోగించి ఏ ప్రాంతంలో ఏనుగులకి ఈ రేడియో కాలర్ ఏర్పాటు చేస్తే అత్యధిక ప్రయోజనం ఉంటే వాటికి ఏర్పాటు చేయాల"న్నారు.

**గ్రామ స్థాయిలో సర్పమిత్ర వాలంటీర్లు**

హనుమాన్ ప్రాజెక్టులో భాగంగా పట్టణాల్లో మాదిరి గ్రామాల్లోనూ జనావాసాల్లోకి వచ్చిన పాముల నుంచి ప్రజలకు హాని కలగకుండా సర్ప మిత్రలను ఏర్పాటు చేసేందుకు ప్రతి పంచాయతీ పరిధిలో వాలంటీర్లను ఎంపిక చేసి శిక్షణ ఇవ్వనున్నట్టు అటవీ శాఖ అధికారులు ఉప ముఖ్యమంత్రివర్యులకి వివరించారు. గ్రామ స్థాయిలో ముందుకు వచ్చే సర్ప మిత్ర వాలంటీర్లకు అటవీ శాఖ నుంచి ప్రోత్సాహకాలు అందించాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు.

లి ప్రజల నుంచి, పార్టీ శ్రేణుల నుంచి అర్జీల స్వీకరణ పలమనేరు పర్యటనకి విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారికి జిల్లా అధికార యంత్రాంగం,




ప్రజా ప్రతినిధులు, జనసేన, టీడీపీ, బీజేపీ నేతలు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రివర్యులకి ప్రజల నుంచి, జనసేన శ్రేణుల నుంచి అర్జీలు వచ్చాయి. అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకొన్నారు.

# గ్రామ వికాసమే వనవాసీ లక్ష్యం

## వనవాసీ ప్రాంత మహిళా సహ ప్రముఖ్ ఆశాలత

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం




చర్ల మండలం, మండలంగ్రామ వికాసమే వనవాసీ కళ్యాణ పరిషత్ లక్ష్యమని సంస్ధ ప్రాంత మహిళా సహప్రముఖ్ పెద్దాడ ఆశాలత అన్నారు. మండలంలోని గొంపల్లి మండల పరిషత్ ప్రాదమికోన్నత పాఠశాల ఉపాద్యాయుడు నిజాంపట్నం మనోహర్ – అనిత దంపతుల కుమారుడు షణ్ముక్ శ్రీజయ్ ద్వితీయ జన్మదినం సందర్భంగా వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్ధి నిలయ విద్యార్ధులకు భోజన ఏర్పాట్లు చేసారు. ఈ సందర్భంగా నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి అద్యక్షతన జరిగిన సమావేశంలో ఆశాలత మాట్లాడారు. గిరిజన విద్యార్థుల అభ్యున్నతి కొరకు దేశ వ్యాపితంగా 254 వనవాసీ కేంద్రాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ విద్యార్దులకు వినయ, విదేయతతో పాటు క్రమశిక్షణ నేర్పుతామని పేర్కొన్నారు. తమ సంస్ద ద్వారా గ్రామాలలో వైద్యశిభిరాలతో పాటు కూరగాయల విత్తనాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్దులకు వినయ విదేయత నేర్పడంతో పాటు వారిని సంస్కరించడం కొరకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. వనవాసీ ద్వారా 3 వ తరగతి నుండి డిగ్రీ, పిజి చదువులతో పాటు ఇతర టెక్నికల్ కోర్సులను గిరిజన విద్యార్దులకు అందిస్తున్నామని వెల్లడించారు. ఇటువంటి అవకాశాలను సద్వినియోగ పరుచుకొని అనేకమంది డాక్టర్స్, ఇంజనీర్లు, సాఫ్ట్ వేర్ ఉద్యోగులుగా స్దిరపడ్డారని అన్నారు. ప్రతి విద్యార్ధి ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని జీవితంలో స్దిరపడాలని ఆకాంక్షించారు. ఉపాద్యాయుడు మనోహర్ మాట్లాడుతూ మారుమూల గ్రామాల నుండి వచ్చి ఇక్కడ విద్యాబుద్ధులు నేర్చుకోవడం అబినందనీయమని అన్నారు. తాను ఒక ఉపాద్యాయుడికి ఇక్కడి విద్యార్దుల క్రమశిక్షణకు ఆకర్షితుడినయినట్లు పేర్కొన్నారు. విద్యార్దులంతా మంచిగా చదివి విద్యావంతులుగా ఎదిగి ఉద్యోగం సాదించడం ద్వారా జీవితంలో స్దిరపడాలని సూచించారు. వనవాసీ నిలయ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవాగుణం కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఎదుటి వారి నుండి మనం లబ్దిపొందినపుడు మనం కూడా ఎంతో కొంత సహాయం అందించాలనే గుణం అలవర్చుకోవాలని విజ్ఞప్తి చేసారు. ప్రతి విద్యార్ధి చిన్ననాటి నుండే ఇతరులు చేస్తున్న సేవా కార్యక్రమాలను గమనించి ఉన్నత స్దితికి చేరుకున్న అనంతరం అదే విదంగా ఇతరులకు సహాయం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గొంపల్లి ప్రాదమికోన్నత పాఠశాల ఉపాద్యాయుడు శంకర్ రావు, రమణ, పాల్గొన్నారు.

# వన సమారాదనలతో ఐక్యత

## రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్



కాకినాడ రూరల్,ఎల్లో సింగం

కార్తీక మాసం సందర్భంగా కాకినాడలో రూరల్ శాసనసభ్యులు పంతం వెంకటేశ్వరరావు ( నానాజీ ) ఆధ్వర్యంలో వన సమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కాకినాడ ఎంపీ శ్రీనివాస్, శెట్టిబలిజ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కుడిపూడి సత్తిబాబు, ఎమ్మెల్యే వరపుల సత్య ప్రభ రాజా, ఎమ్మెల్సీలు పేరా బత్తుల రాజశేఖర్, కర్రీ పద్మశ్రీ, తోట సుధీర్, రెడ్డి అనంత కుమారి, మాజీ ఎమ్మెల్యేలు వరుపుల సుబ్బారావు, పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ హిందూవులకు అత్యంత పవిత్రమైన కార్తీకమాసములో ఏర్పాటుచేసిన వన సమారాధన లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఆ సర్వేశ్వరుని ఆశీస్సులు రాష్ట్ర ప్రజలకు ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఇదే ఐక్యత ఎల్లప్పుడూ కొనసాగించాలని సూచించారు. ఈ సందర్భంగా పలు పోటీల్లో గెలిచిన విజేతలకు మంత్రి సుభాష్ చేతులు మీదుగా బహుమతులు అందజేశారు.

# 9గంటల్లో 9999చీర బ్యాగుల పంపిణీ.. ప్రపంచ రికార్డ్

- ప్లాస్టిక్ నిర్మూలన కోసం దగ్గుపాటి ఫౌండేషన్ చొరవ
- డిస్కవరీ అనిల్, అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమం
- నగరంలోని టవర్ క్లాక్ వద్ద బ్యాగ్ లు పంపిణీ చేసిన దగ్గుపాటి అశ్రిత
- ప్లాస్టిక్ రహిత అనంత కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి.. దగ్గుపాటి అశ్రిత పిలుపు
- 4నెలల్లో 51వేల బ్యాగులు పంపిణీ చేశాం.. డిస్కవరీ అనిల్
- ప్రజల సహకారం ఉంటేనే ప్లాస్టిక్ నిర్మూలించగలుగుతాం.. భవానీ రవికుమార్

**అనంతపురం ఎల్లో సింగం న్యూస్**

ప్లాస్టిక్ రహిత అనంత కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలని దగ్గుపాటి ఫౌండేషన్ ఛైర్మన్, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కుమార్తె దగ్గుపాటి అశ్రిత పిలుపునిచ్చారు. అనంతపురం నగరంలో దగ్గుపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒకేరోజు ప్రపంచ రికార్డు సాధించేలా పదివేల చీర బ్యాగులు పంపిణీ చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. దగ్గుపాటి ఫౌండేషన్ తో పాటు అనంతపురం డిస్కవరీ, అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. టవర్ క్లాక్ వద్ద జరిగిన కార్యక్రమం లో దగ్గుపాటి అశ్రిత, డిస్కవరీ అనిల్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ భవానీ రవికుమార్ తో పాటు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ప్రజలకు ఉచితంగా చీర బ్యాగులు అందజేస్తూ ప్లాస్టిక్ కవర్లు వాడవద్దని సూచించారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లను పూర్తిగా వ్యతిరేకించాలని కోరారు. ప్రజలు కూడా ఈ బ్యాగ్ లు తీసుకొని దగ్గుపాటి ఫౌండేషన్ చూపుతున్న చొరవను అభినందించారు. ఈ సందర్భంగా దగ్గుపాటి ఆశ్రిత మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఎవరూ వాడవద్దని విజ్ఞప్తి చేశారు. మానవాళికి ప్లాస్టిక్ అన్నది ఒక ప్రమాదకారిగా మారిందని.. దీని నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ కలిసి రావాలన్నారు. దగ్గుపాటి ఫౌండేషన్ తరపున తమవంతుగా ఒకే రోజులో 9 గంటల్లో 9999 బ్యాగులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. 4గంటల్లోనే ఈ కార్యక్రమాన్ని పూర్తి చేస్తున్నామని చెప్పారు. ప్రజల సహకారం లేకుండా ప్లాస్టిక్ నిర్మూలన సాధ్యం కాదని.. ఇందుకోసం ప్రజల అవగాహన కలిగి ఉండాలని సూచించారు.



ప్లాస్టిక్ నిర్మూలనలో తమ వంతుగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. డిస్కవరీ అనిల్ మాట్లాడుతూ 4 నెలల క్రితం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని.. ఇప్పటికే 51 వేల బ్యాగులు అందజేసినట్లు తెలిపారు. ఇవాళ ఒక్కరోజే 140 మంది టైలర్లను ఏర్పాటు చేసి పదివేల బ్యాగులు అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరి ఇంట్లో ఒక పాత చీర ఉంటుందని దానిని ఉపయోగించి ఇలాంటి బ్యాగులు తయారు చేసుకోవచ్చున్నారు. రానున్న రోజుల్లో ప్లాస్టిక్ రహిత కప్పులను కూడా తయారు చేస్తున్నట్లు చెప్పారు. స్వచంద్ర కార్పొరేషన్ డైరెక్టర్ భవానీ రవికుమార్ మాట్లాడుతూ ప్లాస్టిక్ నిర్మూలన కోసం ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ప్రజల సహకారం ఉంటేనే ప్లాస్టిక్ నిర్మూలించ గలుగుతామన్నారు. ఇంటి నుంచి వచ్చేటప్పుడు ప్రతి ఒక్కరు బ్యాగ్ తెచ్చుకోవడం అలవాటు చేసుకోవాలన్నారు. అప్పుడే ప్లాస్టిక్ కవర్లు వాడకం తగ్గుతుందన్నారు. రాష్ట్రాన్ని స్వచ్ఛాంధ్ర వైపు నడిపించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దగ్గుపాటి ఫౌండేషన్ సభ్యులు బోయపాటి లావణ్య, కోనంకి స్నేహ, డిస్కవరీ అనంతపురం టీమ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.
.

## పెద్దహ్యాట గ్రామంలో ఘనంగాశ్రీ భక్త కనకదాస 538వ జయంతి






**హొళగుంద ఎల్లో సింగం న్యూస్**

మాదాసి కురువ సంఘం ఆధ్వర్యంలో కనకదాసు విగ్రహా ప్రతిష్టాపన జరిగే ప్రదేశంలో నూతనంగా బోర్డు నిర్మించిన శ్రీశ్రీ భక్తా కనకదాసు చిత్రపటానికి పూలమాలతో పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగిందనీ మాదారి మాదాసి కురువ సంఘం నాయకులు తెలిపారు ఈ సందర్భంగా ఆదివారం వారు మాట్లాడుతూ హొళగుంద మండల పరిధిలోని పెద్దహ్యాట గ్రామంలో శ్రీశ్రీ భక్త కనకదాస 538వ జయంతి ఘనంగా ఆదివారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ కుల పెద్దలు మాట్లాడుతూ కనకదాస పరమ భక్తుడు,తత్వవేత్త, సంగీతకారుడు, కవి స్వర కర్త, కనకదాసు ఆయన కర్ణాటక రాష్ట్రం ఆవేరీ రి జిల్లా బాడ గ్రామంలో 1509 సంవత్సరంలో కార్తీక బహుళ చవితి నాడు జన్మించాడు. తల్లిదండ్రులు బీరప్ప బచ్చమ్మ దంపతులు. ఆయన రచించిన కీర్తనలు ఎంతో ప్రచుర్యం పొందాయి.ఆ కీర్తనలోనే తత్విక భావాలు సాధన ప్రజానీకానికి కూడా అర్ధమయ్యేలా సరళ భాషలో ఉండటం విశేషం. కనకదాసు అసలు పేరు తిమ్మప్ప నాయక. చిన్న వయసులోనే వేదంత ధోరణి అలవర్చుకొని మహా భక్తుడయ్యాడు.నరసింహ స్తోత్రం.మోహన తరంగిణి.చల్ల చరిత్ర.హరిభక్తి సార తదితర భక్తి గ్రంథాలు రచించాడు. కనకదాసు కు ఉడిపిలో ప్రత్యేక అనుబంధం ఉంది. వ్యాసరాయ స్వామీజీ అభ్యర్ధన మేరకు కనకదాసు ఉడిపి కి వెళ్ళాడు.అస్పృశ్యత పేరుతో కొన్ని కులాలను హీనంగా చూసే కాలమది. కృష్ణుడి ఆలయంలోకి వెళ్లాలని ప్రయత్నించగా పూజారులు అనుమతించలేదు. వ్యాసరాయ స్వామీజీ చెప్పినప్పటికీ ఫలితం లేకపోయింది దాంతో గుడి బయటే భక్తి పారవశ్యంతో శ్రీకృష్ణుని కీర్తనలు గానం చేశాడు.అలా కొన్ని వారాలపాటు ఆలయం వెలుపలే కాలం గడిపాడు. ఒకరోజు ఆలయ ప్రహరీ గోడకు పగులు ఏర్పడింది.ఆ పగలు గుండు స్వామిని దర్శి దర్శించుకున్నాడు విగ్రహం కనకదాసు వైపు తిరిగి దర్శనమిచ్చాడు. ఉడిపి దేవాలయం తూర్పు ముఖంగా ఉన్నప్పటికీ కృష్ణుడి విగ్రహం మాత్రం పడమర ముఖం దర్శనమిస్తుంది కనకదాసు భక్తి గోడను బీటలు పడేలా చేసి దైవాన్ని తన దిక్కుకు మళ్ళించుకుందని చెబుతారు ఆ మహా భక్తుడి జయంతి సెలవు దినంగా ప్రకటించి పండుగల నిర్వహిస్తుంది కర్ణాటక ప్రభుత్వం..మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా మన శ్రీ శ్రీ భక్త కనకదాసు జయంతి రోజు సెలవు దినంగా ప్రకటించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు భారీ ఎత్తున పాల్గొనడం జరిగిందన్నారు

## విక్కుర్తి శ్రీనివాస్ సహకారంతో మాల ధరించిన స్వాములకు అన్న ప్రసాద వితరణ

**అవనిగడ్డ ఎల్లో సింగం న్యూస్**



ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు సహకారంతో మాల ధరించిన స్వాములకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అవనిగడ్డలో వేంచేసియున్న శ్రీ లంకమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో కార్తీకమాసం సందర్భంగా దాతల సహకారంతో మాల ధరించిన స్వాములకు సద్ది ( అన్న ప్రసాద వితరణ ) కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా ఆదివారం విక్కుర్తి శ్రీనివాస్ సహకారంతో సద్ది కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. శ్రీనివాస్ అందుబాటులో లేకపోవడంతో ఆయన సోదరుడు విక్కుర్తి రాంబాబు అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీ స్వామి వార్లకు అన్న ప్రసాదాన్ని సమర్పించిన పిదప స్వాములకు స్వయంగా ఆహార పదార్థాలను వడ్డించారు. తొలుత శ్రీ లంకమ్మ అమ్మవారిని రాంబాబు దర్శించుకున్నారు.

## భక్తులతో కిటకిటలాడిన దేవరగట్టు

**హొళగుందఎల్లో సింగం న్యూస్**



కార్తీకమాసం మూడవ ఆదివారం సందర్భంగా దేవరగట్టు భక్తులతో కిటకిట వాడిందని ఆలయ అర్చకులు తెలిపారు ఈ సందర్భంగా ఆదివారం శ్రీ మళమాల్లేశ్వర స్వామి వారికి అభిషేకం బిల్వ అర్చన బండారు అర్చన అమ్మా వారికి కుంకుమ అర్చన ఆకు పూజ తదితర విశేష పూజలు నిర్వహించా రన్నారు కార్తీకమాసం సందర్భంగా మహిళలు దీపాలు అంటించి గిరి పైకెక్కారనీ అర్చకులు పంప స్వామి మహేష్ స్వామి తెలిపారు చిన్నరాలు కుంకుమ బండారు అట్టిస్తూ గిరి పైకి ఎక్కారు వచ్చిన ఆలయ కమిటీ తరపున భక్తులకు అన్నదాన్నం ఏర్పాటు చేశారు

## క్యాన్సర్ బాధితుడికి 6 లక్షల సహాయం

### - ఎన్డీయే కూటమి ప్రభుత్వం నుంచి మంజూరు

**చిట్వేల్ నవంబర్ 9 ఎల్లో సింగం ప్రతినిధి**

ఓబులవారిపల్లి మండలం, గోవిందపల్లి పంచాయతీ, కడియాలపల్లి గ్రామానికి చెందిన దక్షిరాజు రామకృష్ణ రాజు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుండగా, చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం గుర్తించిన రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ కూడ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి గారు, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ వెంటనే స్పందించారు.బాధితుని వైద్యం కోసం ఎన్డీయే కూటమి ప్రభుత్వం తరపున ?6 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. ఈ సాయం కోసం మంజూరైన ను బాధితుడి కుటుంబానికి స్వయంగా ముక్కా వరలక్ష్మి అందజేశారు.ఈ సందర్భంలో మాట్లాడుతూ ముక్కా రూపానంద రెడ్డి "ప్రజల ఆరోగ్యం, సంతోషం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. ఇలాంటి ఆపదల్లో ఎవరూ ఒంటరుగా ఉండరాదు" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# అనంతపురంలో రాష్ట్రస్థాయి రెవెన్యూ పోటీలు

## నిర్వహించడం సంతోషంగా ఉంది-ఎమ్మెల్యే దగ్గుపాటి

**-7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడా పోటీల ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి**

**-ప్రభుత్వం రెవెన్యూ ఉద్యోగులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందన్న దగ్గుపాటి**





అనంతపురం ఎల్లో సింగం

అనంతపురం నగరంలో రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు మరియు సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించడం సంతోషంగా ఉందని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఆర్డిటి స్టేడియం వేదికగా మూడు రోజులుగా జరుగుతున్న ఏడవ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడా సాంస్కృతిక ఉత్సవాలు ఆదివారం సాయంత్రం ముగిశాయి. ముగింపు కార్యక్రమంలో మంత్రులు అనగాని సత్యప్రసాద్, పయ్యావుల కేశవ్, సవితమ్మతో పాటు, అనంతపురం ఎంపీ, సహచర ఎమ్మెల్యేలతో కలసి పాల్గొన్నారు. క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని 26 జిల్లాల నుంచి రెవెన్యూ సిబ్బంది, అధికారులు అనంతపురం వచ్చి ఎంతో ఉత్సాహంగా క్రీడా పోటీల్లో పాల్గొన్నారన్నారు. అనంతపురంలో ఇంత పెద్ద కార్యక్రమం నిర్వహించేందుకు ముందుకొచ్చిన ఏపీ ఎన్జీవో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆర్డిడి సంస్థ కూడా ఈ రెవెన్యూ పోటీలకు ఎంతో సహకారం అందించిందన్నారు. అత్యంత పని ఒత్తిడి ఉన్న విభాగాల్లో రెవెన్యూ శాఖ చాలా కీలకమైనదని.. వారు మూడు రోజుల పాటు అంతా కలిసి ఇలా క్రీడా పోటీల్లో పాల్గొనడం ఎంతో మానసికోల్లాసాన్నిచ్చిందన్నారు. రెవెన్యూ ఉద్యోగులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. ఇప్పటికే ఉద్యోగులకు రావాల్సిన బకాయిలన్నీ ప్రాధాన్యత వారిగా చెల్లిస్తుందన్నారు. రానున్న రోజుల్లో వారికి ఇచ్చిన అన్ని హామీలు ప్రభుత్వం నెరవేరుస్తుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు.

# వెంకమ్మ పేరంటాలమ్మ దేవాలయం చైర్మన్‌గా

## పట్టపు వెంకటేశ్వరరావు (చంటి) బాధ్యతల స్వీకారణ

రామవరప్పాడు, ఎల్లో సింగం

రామవరప్పాడు వెంకమ్మ పేరంటాలమ్మ తల్లి దేవస్థానం కొత్త ధర్మకర్తల మండలి (ట్రస్ట్ బోర్డ్) చైర్మన్‌గా పట్టపు వెంకటేశ్వరరావు (చంటి) ఆదివారం ఉదయం అధికారికంగా ప్రమాణస్వీకారం చేశారు. ఆయన సామాజిక సేవకు గుర్తింపుగా ఈ పదవి దక్కింది.స్థానిక నాయకులు, అనుచరులు, భక్తులు పెద్ద ఎత్తున హాజరైన ఈ కార్యక్రమం అంబరాన్నంటింది.ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం యొక్క ప్రముఖ నాయకులు, యార్లగడ్డ వెంకట్రావు సమక్షంలో జరిగింది. ప్రమాణస్వీకారం అనంతరం, చంటి వెంకట్రావు తో పాటు వేదికపై కనిపించారు.యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ,పట్టపు వెంకటేశ్వరరావు ఆలయ అభివృద్ధికి కృషి చేయగల సామర్థ్యం కలిగిన వ్యక్తి అని కొనియాడారు. దేవాలయ పరిపాలనలో చంటి సేవానిరతి, నిబద్ధత మనకు ఎంతో అవసరం. ఆయన ధర్మకర్తల మండలిని ముందుకు నడిపి, భక్తులకు కావాల్సిన అన్ని వసతులను కల్పిస్తారని ఆశిస్తున్నాను, అని పేర్కొన్నారు.చైర్మన్ చంటి లక్ష్యం: భక్తుల సంతృప్తియే ముఖ్యంగాచైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం, పట్టపు వెంకటేశ్వరరావు (చంటి) సభనుద్దేశించి ప్రసంగించారు. అమ్మవారి ఆశీస్సులతో, నాయకుల సహకారంతో ఈ బాధ్యతను స్వీకరించడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. శ్రీ వెంకమ్మ పేరంటాలమ్మ తల్లి సేవలో పాలుపంచుకోవడం నా పూర్వజన్మ సుకృతం, నా లక్ష్యం ఒక్కటే, భక్తులు



ఆలయాన్ని సందర్శించినప్పుడు సంతృప్తిగా, సంతోషంగా తిరిగి వెళ్లాలని అన్నారు. ఈ దేవాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి, పవిత్రతను కాపాడతాను,అని హామీ ఇచ్చారు. ఆలయానికి ఆదాయాన్ని పెంచడం, అన్నదానం వంటి కార్యక్రమాలను విస్తరించడం, పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడం వంటి అంశాలపై దృష్టి సారిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, ధర్మకర్తల మండలి సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూతన చైర్మన్ పట్టపు వెంకటేశ్వరరావు (చంటి) ని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అందరూ కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## కాజ్ వే మరియు వంతెన నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే బేబినాయన



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

మండలంలోని పారాది గ్రామం వద్ద ఉన్న తాత్కాలిక వంతెన ఈమధ్య కురిసిన అధిక వర్షాలు కారణంగా పాడైపోయింది. అందువ లన, పోలీసు వారు భారీ వాహనాలను బొబ్బిలి పట్టణం ద్వారా దారిని మళ్లిస్తున్నా రు.ఈ సమస్య గురించి ఎమ్మెల్యే బేబినాయన జిల్లా కలెక్టర్ రాం సుందర్ రెడ్డి తో చర్చించారు, పునర్నిర్మాణం గురించి రూ.12 లక్షలు మంజూరు చేయాలని ఎమ్మె ల్యే బేబినాయన కోరారు .అందుకు జిల్లా కలెక్టర్ రాం సుందర్ రెడ్డి అంగీకరించి త్వర లో నిధులు విడుదల చేస్తామని హామీ ఇవ్వడంతో.ఆదివారం ఎమ్మెల్యే బేబినాయ న ఆర్ అండ్ బి అధికారులతో కలిసి “కాజ్ వే” పరిస్థితిని మరియు వంతెన ని ర్మాణ పనులను పరిశీలించారు. ప్రధాన వం తెన నిర్మాణ పనులను వేగవంతం చేయా లని ఎమ్మెల్యే బేబినాయన అధికారులకు ఆదేశించారు, బిల్లుల మంజూరులో జాప్యం జరగకుండా తాను చూసుకుంటానని అధి కారులకు తెలిపారు.అలాగే వీలైనంత త్వర గా “కాజ్ వే” పునర్నిర్మాణ పనులను చేపట్టి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.ఎమ్మెల్యే బేబినాయన వెంట టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి అల్లాడ భాస్కరరావు , పారాది గ్రామ పెద్ద లు, టీడీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు..

# రెండు, మూడు రోజులలో మద్దతు ధరకే ధాన్యం కొనుగోలు

పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:

రెండు, మూడు రోజులలో మద్దతు ధరకే ధాన్యం కొనుగోలు చేస్తామని జిల్లా సివిల్ సప్లయి మేనేజర్ కె.శ్రీనివాసు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 9న ఒక దినపత్రికలో ప్రచురించిన అన్నదాత కష్టం దళారుల పాలు. కథనానికి ఆదివారం ఆయన స్పందిస్తూ జిల్లాలోని పార్వతీపురం, గరుగుబిల్లి మండలాల్లో ఉన్న చిన్న బొండపల్లి, వెంకంపేట, బందలుప్పి, కొత్తపల్లి, గ్రామాలకు సంబందించి వ్యవసాయ అధికారులు, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు రైతులతో మాట్లాడడం జరిగిందని పేర్కొన్నారు. రైతులు వారం నుంచి పది రోజులలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం అమ్మడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పడం జరిగిందన్నారు. ప్రస్తుతానికి తరంగిణి అనే స్వల్ప కాలిక బో ఇల్డ్ గ్రేడ్ %ూ% రకం ఉభయ గోదావరి జిల్లాలకి పంపడం జరుగుతుందని అన్నారు. వరిలో తేమ శాతం అధికంగా ఉన్నందున రైతులు తమ పంటను బహిరంగ మార్కెట్ లో అమ్ముకుంటున్నారని వివరించారు. వెంకంపేట గ్రామానికి చెందిన రైతు ఎస్.శేషగిరి రావును సిబ్బంది సంప్రదించగా, రైతు తాను వేసిన సంపత్ స్వర్ణ రకం అమ్మకానికి సిద్ధంగా ఉందని ఆయన చెప్పారని పేర్కొన్నారు. పంటకు సరిపడా గోనెసంచులను ఎస్.శేషగిరి రావు అడగడంతో ఆయనకు సరిపడ్డ సంచులు కూడా ఇవ్వడం జరిగినదని చెప్పారు.ఆయన పంటను ప్రభుత్వానికి అమ్మటానికి సిద్ధంగా ఉన్నారు. రెండు మూడు రోజులలో మద్దత్తు ధరకు ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని వివరించారు.గత మూడు సంవత్సరాల నుంచి ప్రతి సంవత్సరం నవంబరు రెండవ వారంలో ధాన్యం కొనుగోలు చేస్తున్నాని తెలిపారు. అదేవిదంగా ఈ ఏడాది కూడా అతి త్వరగా ధాన్యం కొనుగోలుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

## నిశ్చితార్థానికి హాజరైన ఎమ్మెల్యేలు....



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

పార్వతీపురం మున్సిపాల్టీ 17 వ వార్డు కౌన్సిలర్ టి.వెంకటరమణ కుమార్తె దీక్షిత వివాహ నిశ్చితార్థానికి ఎమ్మెల్యే బేబినాయ న, పార్వతీపురం బోనెల విజయ్ చంద్ర లు హాజరయ్యారు. బొబ్బిలి పట్టణంలో ఉన్న టీబీఆర్ కళ్యాణమండపంలో ఆదివారం జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యేలు పాల్గొని వధువును ఆశీర్వదించారు. అలాగే వివాహ వేడుకలు ఘనంగా జరగాలని, నవ దంప తులు శ్రీనివాస్, దీక్షిత నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు. వెంకటరమణ కుటుంబ సభ్యులతో మాట్లాడి శు భాకాంక్షలు తెలి యజేశారం.ఎమ్మెల్యే లతో పాటు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## బేబినాయన ను మర్యాదపూర్వకంగా కలి సిన తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే ...

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యే బొలి శెట్టి శ్రీనివాసరావు బొబ్బిలి కోటలో ఎమ్మె ల్యే బేబినాయన నూ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ పరిపాలన, ప్రభుత్వ పథకాల అములును గురించి ఇరువురు చర్చించుకున్నారు. బొబ్బిలి నియోజకవర్గ నాయకులను ఎమ్మె ల్యే శ్రీ బొలిశెట్టి శ్రీనివాసరావు ను ఎమ్మెల్యే బేబినాయన పరిచయం చేశారు. అనంత రం, మున్సిపల్ చైర్మన్ రాంబార్కి శరత్ బాబు తో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాసరావు బొబ్బిలి పట్టణంలో మీరు చేపడుతున్న కార్యక్రమాలను గురించి అడిగి తెలుసు కున్నారు, బొబ్బిలి పట్టణాన్ని



మరింత అభివృద్ధి చెయ్యాలని కొన్ని సలహాలు, సూచనలు తెలిపారు..

# ఆలయాల అభివృద్ధికి దాతల సహకారం తీసుకోండి : యార్లగడ్డ

గన్నవరం : ఎల్లో సింగం

దాతల సహకారంతో ఆలయాలను అభివృద్ధి చేయాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సూచించారు. విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు గ్రామంలోని వెంకమ్మ పేరంటాల అమ్మవారి ఆలయానికి నూతనంగా నియమితులైన పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం ఆదివారం ఉదయం ఆలయ ఆవరణలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే వెంకట్రావు చైర్మన్ పట్టపు వెంకటేశ్వరావుతోపాటు మరో 10 మంది కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రధాన నాయకులు అందరూ చైర్మన్ పదవికి వెంకటేశ్వరరావు పేరును సూచించారని తెలిపారు. ఆలయ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని నూతన పాలకవర్గ సభ్యులను కోరారు. ఆలయ ఆవరణలో పాదరక్షలు విడిచిపెట్టడం క్షమార్హం కాదన్నారు. తక్షణమే ఆలయం వెలుపల పాదరక్షలు పెట్టేందుకు స్టాండ్ ఏర్పాటు చేయాలని, ఆలయ ఆవరణను టైల్స్ తో ఫ్లోరింగ్ చేయించాలని, ఆలయానికి వచ్చే భక్తులకు టాయిలెట్ల సౌకర్యం కల్పించాలని నూతన కమిటీకి సూచించారు. ఈ ఆలయానికి రూ.28 లక్షల నిధులు ఉన్నాయని వాటితో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఆలయ అభివృద్ధికి నిధులు చాలకపోతే ప్రయివేటు సంస్థల నుంచి సిజిఎఫ్ నిధులతోపాటు, దాతల సహకారం తీసుకొవాలని, ప్రభుత్వం నుంచి అవసరమైన నిధులు తాను మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ నియోజకవర్గాలతో పోల్చుకుంటే గన్నవరం నియోజకవర్గానికి నామినేటెడ్ పదవుల పంపకంలో తీరని అన్యాయం జరిగిందని ఇకముందు ప్రభుత్వం నియమించే కమిటీల్లో గన్నవరం నియోజకవర్గానికి ఎక్కువ పదవులు వచ్చేలా ముఖ్యమంత్రితో మాట్లాడతానని కూటమి శ్రేణులకు భరోసా ఇచ్చారు. ఇతర నియోజకవర్గాల కన్నా గన్నవరం నియోజకవర్గం భిన్నమైందని ఇక్కడ పార్టీ శ్రేణులు ఎన్నో అరాచకాలు ఎదురొడ్డి నిలిచి పార్టీ కోసం కష్టపడి పని చేసి అత్యధిక మెజార్టీతో తనను గెలిపించారని వీరికి నామినేటెడ్ పదవులు ఇవ్వాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. జనసేన జిల్లా అధ్యక్షుడు బండ్రెడ్డి రామకృష్ణ కు నామినేటెడ్ పోస్టు ఇవ్వటంలో జాప్యం జరిగిందన్నారు. పదవుల కోసం ఎదురు చూడకుండా పార్టీ కోసం కష్టపడుతున్న బండి రామకృష్ణను అందరూ ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని కష్టపడి పనిచేసిన వారికి తప్పకుండా పదవులు లభిస్తాయని యార్లగడ్డ భరోసా ఇచ్చారు. వైసిపి నుంచి తనతో పాటు ఎంతోమంది పార్టీ మారారని మరి ఎవరికి నామినేటెడ్ పదవులు రాలేదన్న విషయాన్ని ఎమ్మెల్యే వెంకట్రావ్ గుర్తు చేశారు. గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి కూటమి నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా కృషి చేయాలని ఈ సందర్భంగా యార్లగడ్డ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు సామినేని ఉదయభాను, డాక్టర్ దాసరి బాలవర్ధన్ రావు, గన్నవరం ఏఎంసి చైర్మన్ గూడవల్లి నరసింహారావు జనసేన జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమార్ స్వామి, కూటమి నాయకులు చిరుమామిళ్ల సూర్యం, దొంతు చిన్న, ఆళ్ల గోపాలకృష్ణ, మూల్పూరి సాయి కళ్యాణి, సర్నాల బాలాజీ, కొల్లా ఆనంద్, బొప్పన హరికృష్ణ, నబిగాని కొండ, మాధవి, కుమారి, బొమ్మసాని అరుణ, అద్దేపల్లి సాంబూ, కొంగన రవి, గుజ్జర్లపూడి బాబురావు, ఫణి, శ్రీరామ్ తదితర నాయకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.





ముందుగా యార్లగడ్డకు భారీ గజమాలతో నాయకులు స్వాగతం పలికారు.

# దళితవాడాలంటే అంత చులకాన ?

## దోమలతో గ్రామాలన్నీ గబ్బు కొడుతున్న పట్టించుకోరా

- ◆ ప్రజల సంక్షేమమే రాష్ట్ర అభివృద్ధి
- ◆ ముఖ్యమంత్రి మాటలను లెక్కచేయని మండల అధికారులు
- ◆ ఓటు హక్కు కొరకే దళితులను చూస్తారా ?
- ◆ ప్రజలు ప్రాణాలు పోయాక వస్తారా?
- ◆ సెక్రటరీకి తెలియజేసిన పట్టించుకోని పరిస్థితి
- ◆ నిర్లక్ష్యం వహిస్తున్న మండల పంచాయతీ అధికారులపై చర్యలు తీసుకోవాలి

కుక్కునూరు ఏలూరు జిల్లా ఎల్లో సింగం

కుక్కునూరులో పరిపాలన వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది ప్రజలు అనారోగ్యాల పాలై అనేక ఇబ్బందులు పడుతున్న ఒక అధికారి కూడా స్పందించడం లేదు. పంచాయతీలో చెత్తాచెదారంతో అస్తవ్యస్తంగా ఉన్నప్పటికీ పంచాయతీ అధికారి దళితవాడను చిన్నచూపు చూడడం ఏంటని ప్రశ్నిస్తున్న దళితవాడ ప్రజలు. సంజయ్ నగర్ బీసీ కాలనీకి బ్లీచింగ్ చల్లారు దానికి అనుకొని ఉన్న ఎస్సీ కాలనీని పట్టించుకోని సెక్రటరీ. ఏంటంటే రేపు మాకు అంటూ కాలం వెల్లదీస్తున్నారే తప్ప పని మాత్రం చేయడం లేదు. దోమలతో గ్రామాలన్నీ గబ్బు కొడుతున్న పట్టించుకోని సెక్రెటరీ డంపింగ్ యార్డ్ సంజయ్ నగర్ ఎస్సీ కాలనీ దగ్గరే ఉన్న శానిటైజేషన్ చేపించని అధికారులు. మేము అనారోగ్య పాలు కాకముందే మా ఎస్సీ కాలనీ శుభ్రం చేయాలి అటూ వేడుకుంటున్న కాలనీవాసులు. గత రెండు వారాలుగా రేపు మాపు అంటూ అందరినీ మభ్యపెడుతున్న పంచాయతీ మండల అధికారులు. మరి ఎవరి కోసం పనిచేస్తారో అర్థం కాని పరిస్థితి నెలకొంది ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఎస్సీ కాలనీలి శుభ్రపరచి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని కోరుతున్న ఎస్సీ కాలనీ ప్రజలు. దళిత గ్రామాలలో అనారోగ్య సమస్యలు ఏర్పడ్డాక శానిటైజ్ చేపిస్తారా నిలదీస్తున్న గ్రామస్తులు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల సంక్షేమమే రాష్ట్ర అభివృద్ధి అని చెప్పిన కిందిస్థాయి అధికారుల నిర్లక్ష్యం వల్ల కూటమి ప్రభుత్వానికి ఓ మర్చగా మిగిలిపోయే పరిస్థితి కనిపిస్తుంది. ఆఫీసులకే పరిమితంగా కుండా గ్రామాలలో కూడా ఉన్నతాధికారులు పర్యవేక్షించి ప్రజల కనీస అవసరాలైన తీరిస్తే బాగుంటుందంటున్న ప్రజలు.






# హెూళగుంద మండలం తోనే గజ్జహళ్లి గ్రామానికి అభివృద్ధి

హెూళగుంద ఎల్లో సింగం

నూతనంగ ఏర్పాటు అయ్యి పెద్ద హరివాణం మండలంలో గజ్జెహళ్లి గ్రామాన్ని కలపవద్దంటూ గ్రామ పెద్దలు ఆదివారం కోరారు. గ్రామంలో గ్రామ పెద్దలు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు, ఆయా రాజకీయ పార్టీల నాయకులు అందరూ కలిసి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ మండలాలు ఏర్పాటు అయినప్పటి నుండి హెూలాగుంద మండలంలోనే గజ్జహళ్లి గ్రామం ఉందని హెూళగుండ మండలం తోనే గజ్జహళ్లి గ్రామాభివృద్ధి సాధ్యమని అన్నారు ఎన్నో ఏళ్ల నుండి తాము హెూంలగుంద మండలంతో ముడిపడి ఉన్నామని అన్నారు. కొత్తగా ఏర్పడే పెద్ద హరివాణం మండలం లో కలప వద్దు అంటూ పేర్కొన్నారు. హెూళగుంద మండలం గ్రామానికి అతి దగ్గరలో ఉందని ఎంతో అనుకూలంగా ఉన్నదని స్పష్టం చేశారు. గ్రామాన్ని విభజిస్తూ పెద్ద హరివనంలో కలపవద్దని అధికారులకు విజ్ఞప్తి చేశారు. హెూళగుంద మండలం వల్ల గ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులు శరవేగంగా జరిగాయ నీ అందువల్ల తాము హెూలగుంద మండలం తోనే కలిసి ఉంటామని ముక్తకంఠంతో తెలిపారు. సమావేశంలో మాజీ జడ్పీ టి సి సభ్యుడు గజ్జెహళ్లి తిమ్మారెడ్డి, గ్రామ పెద్ద గిరి మల్ల, సర్పంచ్ నాగమ్మ ,మాజీ ఎంపీటీసీ సభ్యుడు కెంచప్ప, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఇమామ్ హుస్సేన్, గ్రామ పెద్దలు కురువబీమా, పెద్దకంచప్ప, తిమ్మయ్య, కాసిం సాబ్, నజీర్, బుడెన్, రంగప్ప, బొజ్జప్ప, మోజెస్, రామలింగ, లింగప్ప, దస్తగిరి, పరుసప్ప, హుసేని, సుంకప్ప, హెు న్నూరు వలి, పతి, గిడ్డ లింగప్ప, ముక న్న, బసవ, ఎల్లప్ప, శివ మూర్తి, పెద్ద ము కయ్య, కాజా తదితరులు పాల్గొన్నారు



# పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వరస్వామి సేవలో దగ్గుపాటి కుటుంబం

**-శ్రావణ మాసం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు**

**-అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దగ్గుపాటి**



అనంతపురం ఎల్లో సింగం

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కుటుంబసభ్యులు జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వరస్వామి సేవలో గడిపారు. ఆదివారం ఉదయం ఎమ్మెల్యే దగ్గుపాటి కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి వెళ్లారు. అర్చకలు, అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. సుబ్రమణ్య స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలోని శ్రీ మంజునాథస్వామి, పార్వతి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయ పండితులు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కుటుంబసభ్యులకు ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆలయ ప్రాంగణంలోని గోశాలను సందర్శించారు.

# చిన్నారుల నామకరణం, అన్నప్రాసన కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ విప్



విజయవాడ ఎల్లో సింగం రిపోర్టార్

హయత్ హెూటల్ లో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రియేటివిటీ కల్చర్ కమీషన్ చైర్మన్ పొడపాటి తేజస్వి - రామ్ దంపతుల చిన్నారుల నామకరణం, అన్నప్రాసన కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య .

# పరకామణి దొంగతో వాటాలు పంచుకున్న గజదొంగలు

## వైసీపీ నేతలే ఏపీ యాదవ కార్పొరేషన్ చైర్మన్ జీ.నరసింహ యాదవ్

**మంగళగిరి (తిరుపతి) ఎల్లో సింగం**

గత జగన్‌మోహన్ రెడ్డి పరిపాలనలో తిరుమల శ్రీవారి ఆదాయానికి తీవ్ర నష్టం వాటిల్లిందని శ్రీవారి లడ్డూ ప్రసాదంలో 90% నెయ్యికి బదులు పామాయిల్ కలపడం,ఇతర రసాయనాల కల్తీ జరగడం వంటి ఆరోపణలు వెలుగులోకి వచ్చాయని ఏపీ యాదవ కార్పొరేషన్ చైర్మన్ జి.నరసింహా యాదవ్ విమర్శించారు.దీనిపై సిట్ విచారణ జరుగుతోందని16వ నిందితుడి అరెస్టు వరకు ఈ కల్తీ వ్యవహారాలు బయటపడుతున్నాయని తెలిపారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..శ్రీవారి హుండీ లెక్కించే విషయంలో కూడా ఒక టీటీడీ ఉద్యోగి కోట్లాది రూపాయల ఆస్తులు కూడబెట్టారని ఈ దోపిడీలో నాటి పాలకులు వైవీ సుబ్బారెడ్డి,కరుణాకర్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రమేయం ఉందని దీనిపై హైకోర్టు విచారణకు ఆదేశించిందని ప్రస్తావించారు.గతంలో లడ్డూ కల్తీపై తాము వెంకటగిరి సభలో చెప్పినా పట్టించుకోలేదని,కానీ ఇప్పుడు నిజాలు బయటపడుతున్నాయని తెలిపారు.ప్రస్తుత రాజకీయ వాతావరణంలో నీతి వాక్యాలు చెప్పే కరుణాకర్ రెడ్డిని సూటిగా ప్రశ్నిస్తున్నామని అన్నారు.గత పాలనలో జరిగిన స్వామివారి దర్శనాల వ్యవహారంపై,లడ్డూ ప్రసాదాల్లో జరిగిన నెయ్యి కల్తీ విషయంలోహుండీ దోపిడీలగత పాలనలో జరిగిన స్వామివారి దర్శనాల వ్యవహారంపై,లడ్డూ ప్రసాదాల్లో జరిగిన నెయ్యి కల్తీ విషయంలోహుండీ దోపిడీలో భాగస్వామ్యం వహించి ఆస్తులు కూడబెట్టుకుని లోక్ అదాలత్‌లో సెటిల్ చేసుకున్న తీరుపై కరుణాకర్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి లు జగన్మోహన్ రెడ్డికి సమీప బంధువులు కావడం వల్లనే గత ఐదేళ్లపాటు టీటీడీ పాలకవర్గం వారి కనుసన్నల్లోనే నడిచిందని విమర్శించారు.గతంలో ఎన్టీఆర్, నారా చంద్రబాబు నాయుడు హయాంలో ఎప్పుడూ శ్రీవారి ప్రతిష్టను దెబ్బతీసే లేదా డబ్బు దోచుకునే ప్రయత్నాలు జరగలేదని అన్నారు. కానీ గత జగన్‌మోహన్ రెడ్డి పాలనలో దర్శనాల పేరిట పుంకాలుగా అమ్ముకొని స్వామివారిని అవమానించారని గతంలో వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ఏడుకొండలను రెండు కొండలు అన్నారని గుర్తు చేస్తూ విమర్శించారు.ప్రస్తుత చంద్రబాబు నాయుడు సారథ్యంలోని ఎన్డీఏ ప్రభుత్వం టీటీడీ వ్యవహారాల్లో భక్తులు మెచ్చే విధంగా పరిపాలన సాగిస్తోందని తెలిపారు.ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ ముందుకు సాగుతోందని ముఖ్యంగా వెనుకబడిన వర్గాల సంక్షేమంపై దృష్టి సారించిందని వివరించారు. కనకదాసు జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించడం నారా లోకేష్ పాదయాత్రలో ఇచ్చిన లక్షల ఉద్యోగాల హామీ నెరవేరేలా పరిశ్రమల వెల్లువ రాష్ట్రంలో రావడం విశాఖలో జరగనున్న సీఐఏ సదస్సు దీనికి నిదర్శనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాల అమలులో బీసీలకు పెద్దపీట వేయడం వంటివి ప్రస్తావించారు.ఎన్టీఆర్ పార్టీ ఆవిర్భావం నుంచే బీసీలకు శాసనసభ, పార్లమెంట్‌లో అవకాశాలు కల్పించిన చరిత్ర తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని స్పష్టం చేశారు. చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు బీసీ సంక్షేమ మంత్రి సవితమ్మ గారి ఆధ్వర్యంలో విజయవాడలోని



గొల్లపూడి బీసీ భవన్‌లో మూడు రోజుల పాటు అన్ని కార్పొరేషన్ల చైర్మన్లతో సమావేశం జరిగిందని తెలిపారు.గత జగన్ పాలనలో కుప్పకూలిన వ్యవస్థలను సరిచేయడం రాబోయే రోజుల్లో బీసీలకు ముఖ్యంగా కులవృత్తులు,చేతివృత్తుల వారికి 'ఆదరణ' పథకం ద్వారా గతంలో వలె అండగా నిలవడానికి సమగ్రంగా చర్చలు జరిగాయని తెలిపారు.రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లో బీసీల పాలిట సువర్ణధ్యాయం రాబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రస్తుత ప్రభుత్వం పేద వర్గాల (ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, అగ్రవర్ణ పేదలు) సంక్షేమం కోసం పనిచేస్తుందని వారి కుటుంబాల్లో వెలుగు నింపడానికి కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.కొందరు వ్యక్తులు కుల, మతాల మధ్య చిచ్చు పెట్టి రాష్ట్రంలో జరుగుతున్న పరిపాలనను చూసి ఓర్వలేక జగన్మోహన్ రెడ్డి కనుసన్నల్లో అలజడి సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారని హెచ్చరించారు. బీసీ వర్గాలు అప్రమత్తంగా ఉండి పేద, బలహీన వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు.

# విద్యా దానం మహాదానం, దేశభక్తి ఆలాయాలే సరస్వతీ శిశు మందిరాలు

## పదిమంది విద్యార్థుల విద్యా బాధ్యతలను తీసుకున్న విద్యా సంస్కర్త తాటిపల్లి శంకర్ బాబు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం**

కొత్తగూడెం :చదవాలి ఎన్ని ఆటంకాలు వచ్చినా చదువు లేకపోతే బ్రతుకు పెద్ద సున్నరా అని దిశా నిర్దేశం చేసిన మన విద్యా సంస్కర్తల స్ఫూర్తిని ప్రతీ విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు గ్రహించాలని, శ్రీ సరస్వతి శిశు మందిర్ కమిటీ అధ్యక్షులు, విద్యా సంస్కర్త తాటిపల్లి శంకర్ బాబు సూచించారు. శనివారం కొత్తగూడెం పట్టణం, కూలీలైన్ సరస్వతి శిశు మందిర్ లో జరిగిన విద్యార్థుల, తల్లిదండ్రుల, పాఠశాల కమిటీ, పుర ప్రముఖుల కమిటీ, కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సరస్వతి శిశు మందిరాలు దేశవ్యాప్తంగా ఎంతోమంది విద్యార్థుల భవితవ్యానికి, దేశభక్తికి నిలయంగా నిలిచాయని ఆయన పేర్కొన్నారు. శిశు మందిరాలలో ప్రాంతీయ భాష, దేశ భాష తోపాటు సదాచారం, సంస్కృత విద్యలతో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలు దేశ సంస్కృతి సాంప్రదాయాలకు నిలయాలయ్యాయని ఆయన అభివర్ణించారు.ఈ పాఠశాలలో చదివే విద్యార్థులకు తల్లిదండ్రులన్నా దైవ సన్నిధులురా!! అనే దృక్పథం, దేశభక్తి, శిశు తరగతుల నుండి అలవడుతాయన్నారు. పాఠశాలలో చదివే పదిమంది పేద విద్యార్థులకు ఆయన పాఠశాల ఫీజును స్కాలర్షిప్ గా ప్రకటించారు. పాఠశాలకు అవసరమైన, విద్యార్థులు కూర్చునే బల్లలను, టెలివిజన్ ను బహుకరించారు.దేశభక్తి ధ్యేయంగా సాగుతున్న సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు విద్యాసంస్కర్తలు స్కాలర్షిప్లు ఇచ్చుటకు ముందుకు రావాలని, విద్యాదానం మహాదానమని ఆయన పిలుపునిచ్చారు. పాఠశాలల అభివృద్ధికి విద్యాసంస్కర్తలు దోహదపడాలని ఆయన పిలుపునిచ్చారు. శిశు మందిరాల కమిటీలో సాగుతున్న ప్రతీ విద్యా సంస్కర్త పాఠశాలకు ఏదో ఒక రూపేనా సహకరించి అభివృద్ధికి దోహదపడాలని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.నాకు దేశం ఏమిస్తుంది ? నాకు ఎవరు ఏమిస్తారు ? అనే విషయాన్ని మనసు నుండి తీసివేసి, నేను దేశానికి ఏమి చేయగలను ? నేను పాఠశాలకు ఏ మేరకు సహాయ సహకారాలు అందించగలను ? అనే విషయంపై ప్రతి ఒక్క విద్యా సంస్కర్త, కమిటీ సభ్యులు, సమితి సభ్యులు, హితకారిణి సమాజం దృష్టి సారించి దేశభక్తి, భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను తల్లిదండ్రుల, కుటుంబ మర్యాదలు అలవరిచే శిశు మందిరాలకు సహాయ సహకారాలను అందించాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కోశాధికారి ఆర్.ఎస్. రామానుజమ్ మాట్లాడుతూ పాఠశాల ప్రభుత్వ గుర్తింపు అనుమతులతో రాష్ట్ర ప్రభుత్వ విద్యా విషయ సూచనల ప్రకారం 1994 నుండి కొత్తగూడెం కూలీ లైన్ లో శ్రీ సరస్వతీ శిశు మందిర్ దినదినాభివృద్ధి చెందుతూ వర్ధిల్లుతుందని అన్నారు. శ్రీ సరస్వతీ విద్యా పీఠం అనుబంధంగా నడిచే శ్రీ సరస్వతీ శిశుమందిరాల ఆచార్యులకు విద్యా పీఠం



ప్రత్యేక శిక్షణను అందిస్తూ, దేశ భక్తిని పెంపొందించే దిశగా పాఠశాలను నిర్వహిస్తుందని అన్నారు. శ్రీ సరస్వతీ శిశుమందిర్ కమిటీలోని సభ్యులైన అందరు విద్యా సంస్కర్తలు సహాయ సహకారాలు అందిస్తే పాఠశాల అభివృద్ధి ఇంకా ముందంజలో ఉంటుందని వారు హితవు పలికారు. పాఠశాల ప్రబంధకారిణి కార్యదర్శి గుర్రం వెంకటరెడ్డి మాట్లాడుతూ శ్రీ సరస్వతీ శిశుమందిరాలు విలువలతో కూడిన సదాచారం, ఆధ్యాత్మిక, సాంకేతిక, వైజ్ఞానిక విద్యను అందించుటలో కార్యదీక్షతో సాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల కమిటీ సభ్యులు, సమితి సభ్యులు, ఆచార్యులు, శ్రీ సరస్వతీ శిశుమందిర్ అధ్యక్షులు, విద్యా సంస్కర్త తాటిపల్లి శంకర్ బాబు దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సమితీ అధ్యక్షులు పిల్లి రాజేశ్వరరావు ప్రబంధకారిణి, సభ్యులు మోడెమ్ మోహన్ రావు, ప్రధానాచార్య జి. స్రవంతి, గణిత శాస్త్ర విభాగ ఆచార్య రజిని, ఇంగ్లీష్ విభాగ ఆచార్య కల్పన, సైన్స్ విభాగ ఆచార్య కల్పన, సామాజిక శాస్త్రం ఆచార్యులు సాహిత్య, కిండర్ గార్డెన్ విభాగ ఆచార్యులు పద్మ, నర్సరీ విభాగ ఆచార్యులు ఆఫ్రిన్ లు పాల్గొన్నారు.

# ఏపీ ఆర్‌డీసీ డైరెక్టర్‌గా గరికపాటి శివశంకర్ బాధ్యతలు స్వీకారం

## -గన్నవరం జనసేన నేతకు అరుదైన గౌరవం - నియామకానికి అంకితభావమే కారణం: నేతలు

**చిట్వేల్, నవంబర్ 9: ఎల్లో సింగం ప్రతినిధి**

గన్నవరం నియోజకవర్గానికి చెందిన ప్రముఖ జనసేన నాయకుడు గరికపాటి శివశంకర్ (ఆదివారం) ఉదయం ఆంధ్రప్రదేశ్ రూరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు.

**-వైభవంగా కార్యక్రమం:**

ఈ సందర్భంగా జరిగిన బాధ్యతల స్వీకరణ కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా ఇన్‌ఛార్జ్ బీసీ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకకు పార్టీ శ్రేణులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.అభినందనలు కార్యక్రమంలో పాల్గొన్న అతిగారి కృష్ణ, జోగినేని మనీ, ఆనాల సునీల్ కుమార్ తదితర జనసేన నాయకులు శివశంకర్‌కు హార్దిక అభినందనలు తెలియజేశారు.నియామకానికి కారణంపార్టీ కార్యకలాపాల్లో గరికపాటి శివశంకర్ నియామకానికి కారణంపార్టీ కార్యకలాపాల్లో గరికపాటి శివశంకర్ చూపిన అంకితభావ సామాజిక సేవ పట్ల నిబద్ధత, మరియు గ్రామీణాభివృద్ధిపట్ల ఆయనకున్న దృష్టి కారణంగానే ఈ నియామకం జరిగిందని నేతలు అభిప్రాయపడ్డారు.

**-అభివృద్ధిపై విశ్వాసం:**

గన్నవరం ప్రాంత అభివృద్ధి దిశగా శివశంకర్ కీలక పాత్ర పోషిస్తారనే విశ్వాసం స్థానిక నాయకులలో బలంగా వ్యక్తమైంది. జనసేన నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగా, ఈ ఆత్మీయ వేడుక ఉత్సాహభరితంగా సాగింది.



# ఉపాధి హామీ పథకం జాబ్ కార్డుల జారీ

## పోలవరం నిర్వాసితుల కుటుంబాల్లో హర్షం.

**-ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు బదిలీ సమస్యకు పరిష్కారం**

**-కొత్త చిరునామాలతో జాబ్ కార్డులు జారీతో పోలవరం నిర్వాసితుల కుటుంబాల్లో సంతోషం**

**-ఉపాధి కల్పించిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు నిర్వాసితుల తరుపున ధన్యవాదాలు.**



ఏలూరు జిల్లా ఎల్లో సింగం

పోలవరం ప్రాజెక్ట్ కారణంగా ముంపు మండలాల నుంచి పునరావాసం కోసం నిర్మించిన ఆర్ అండ్ ఆర్ కాలనీలు, ఇతర ప్రాంతాలకు తరలివెళ్లిన నిర్వాసిత గ్రామాల ప్రజలకు ఉపశమనం లభించింది. ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కృషి ఫలితంగా పునరావాస కాలనీలకు మారిన కుటుంబాలకు కొత్త చిరునామాలతో జాబ్ కార్డులు అందించారు.పోలవరం నియోజక వర్గం పర్యటనలో భాగంగా ఇటీవల జంగారెడ్డిగూడెం, జీలుగుమిల్లి ప్రాంతాల్లో పర్యటించిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వద్ద పలువురు నిర్వాసితులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. పాత గ్రామాల్లో తమకు ఉపాధి హామీ జాబ్ కార్డులు ఉన్నప్పటికీ, కొత్తగా ఏర్పాటు చేసిన కాలనీలకు అవి బదిలీ జరగకపోవడంతో పనులు దొరకక తాము పడుతున్న ఇబ్బందులు వివరించారు.తక్షణం స్పందించిన ఎంపీ, ఎమ్మెల్యేలు జిల్లా పరిషత్ సీఈవోతో పాటు సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడారు. నిర్వాసితులు ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతాలకే జాబ్ కార్డులు మంజూరు అయ్యేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆధికారులకు చెప్పటమే కాకుండా, సమస్య పరిష్కారం అయ్యేవరకూ నిరంతరం పట్టువదలని విక్రమార్కుడులా కృషి చేయడంతో జాబ్ కార్డుల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. పునరావాస కాలనీల్లో ఉంటున్న ఉపాధి హామీ కార్మికులకు తాజాగా కొత్త చిరునామాలతో అధికారులు జాబ్ కార్డులు అందించారు. ఉపాధి హామీ పథకం జాబ్ కార్డుల విషయంలోగానీ, పరిహారం విషయంలోగానీ, పునరావాస సౌకర్యాల విషయంలోగానీ, తమ సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, తమకు న్యాయం చేస్తున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్యే చిర్రి బాలరాజు లకు ఈ సందర్భంగా నిర్వాసిత కాలనీల్లో ఉంటున్న కుటుంబాలవారు కృతజ్ఞతలు తెలిపారు. పోలవరం ప్రాజెక్టుకోసం సొంత ఊళ్ళు వదిలి, కొత్తగా నిర్మించిన కాలనీలకు వచ్చిన తాము, ఉపాధి హామీ పథకం జాబ్ కార్డులు కొత్త చిరునామాకు మారకపోవడంతో పనులు చేసుకోలేక, ఉపాధి దొరక్క తీవ్ర ఇబ్బందులు పడ్డామని, ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కృషితో ఇప్పుడు కొత్త జాబ్ కార్డులు వచ్చాయని, ఎంపీ ఎమ్మెల్యే ల మేలు మర్చిపోలేమని, వారికి ఎప్పటికీ రుణపడి ఉంటామని చెప్పారు.

# మంచి పారిశ్రామికవేత్తను కోల్పోవడం బాధాకరం : యార్లగడ్డ



గన్నవరం, ఎల్లో సింగం

:విలువలకు ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్న మంచి పారిశ్రామికవేత్త ముక్కామల సురేంద్రబాబు ఆకస్మిక మరణం బాధాకరమని, ఆయన లేని లోటు పారిశ్రామిక రంగానికి, తెలుగుదేశం పార్టీకి తీర్చలేనిదని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. ఇటీవల మరణించిన సురేంద్రబాబు సంస్మరణ సభ శనివారం ఉదయం గన్నవరంలోని ఏపీ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే వెంకట్రావ్ సురేంద్రబాబు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రసంగిస్తూ కుగ్రామం నుంచి వచ్చి పారిశ్రామిక రంగంలో చెరగని ముద్ర వేసిన సురేంద్రబాబు చిరస్మరణీయుడు అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు దూరంగా ఉన్న పారిశ్రామికవేత్తలతో సహా అనేక మంది అధికారం వచ్చిన వెంటనే మేము మీ పార్టీ అంటూ అధికార పార్టీవైపు రావడం సహజంగా చూస్తుంటామని, కానీ సురేంద్రబాబు 2024 ఎన్నికల్లో తనకు బహిరంగ మద్దతు ప్రకటించి తన విజయం కోసం ఎంతగానో కష్టపడ్డారని గుర్తు చేసుకున్నారు. ఆయనకు ఏదైనా అవసరమైతే ఫోన్లో చెప్పమన్నా చెప్పకుండా నేరుగా వచ్చి కలిసి మాట్లాడటం ఆయన సంస్కారానికి నిదర్శనంగా యార్లగడ్డ పేర్కొన్నారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన సురేంద్రబాబు లేరన్న నిజాన్ని జీర్ణించుకోలేక పోతున్నామని, సురేంద్రబాబు ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, ఎమ్మెల్యేలు బోడె ప్రసాద్, కామినేని శ్రీనివాస్ తదితరులు సురేంద్ర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# హలో మాల... చలో ఢిల్లీ

## పార్లమెంటుకు అంబేద్కర్ పేరు పెట్టాలి

**-రోస్టర్ జీవో నెంబర్ 99, జీవో నెంబర్ 29 లను పునః సమీక్షించాలి...**

**-ఎస్సీ రిజర్వేషన్ల శాతాన్ని 15 నుండి 20 శాతానికి పెంచాలి.**

**-రాజ్యాంగ హక్కుల సాధన సభ విజయవంతం చేద్దాం**

**- జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు... తోటమల్ల రమణమూర్తి.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం సింగం

కొత్తగూడెం, శాస్త్రీయమైన లెక్కలు లేకుండా చేసిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ, రాజ్యాంగానికి వ్యతిరేకంగా చేసిన రోస్టర్ జీవో నెంబర్ 99 జీవో నెంబర్ 29 లను పునః సమీక్షించాలని జాతీయ మాలమహానాడు జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి డిమాండ్ చేశారు.రాజ్యాంగపరమైన హక్కుల సాధన కోసం జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో ఈ నెల 26న ఢిల్లీలో రాజ్యాంగ హక్కుల సాధన సభ నిర్వహించనున్న నేపథ్యంలో ఆదివారం జాతీయ మాల మహానాడు జిల్లా ఇన్ ఛార్జ్ చిట్టిమల్ల సమ్మయ్య, సూచనల మేరకు రాష్ట్ర జాతీయ మాల మహానాడు జిల్లా ఇన్ ఛార్జ్ చిట్టిమల్ల సమ్మయ్య, సూచనల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసుమల్ల సుందర్రావు నేతృత్వంలో జాతీయ మాల మహానాడు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ మాల మహానాడు కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జాతీయ మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షులు సెనగ ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి మాట్లాడుతూ పార్లమెంటుకు అంబేద్కర్ పేరు పెట్టాలని, ప్రైవేటు రంగాలలో రిజర్వేషన్ల చట్టం తీసుకురావాలని, దళితులపై దాడులు అరికట్టి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, ఎస్సీ ఎస్టీల పై జరుగుతున్న దాడులను అరికట్టడానికి ప్రత్యేక చట్టం తీసుకురావాలని,ఎస్సీల రిజర్వేషన్ శాతాన్ని 15 శాతం నుండి 20 శాతానికి పెంచాలని,శాస్త్రీయమైన లెక్కలు లేకుండా చేసిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ, రోస్టర్ జీవో నెంబర్ 99, జీవో నెంబర్ 29 లను పునర్ సమీక్షించాలని, రాజ్యాంగ విరుద్ధంగా జీవో నెంబర్ 99 రోస్టర్ విధానాన్ని పునర్ సమీక్షించాలని కోరుతూ ఈనెల 26న జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో దేశ రాజధాని ఢిల్లీలో పార్లమెంటు స్ట్రీట్, జంతర్ మంతర్ వద్ద జరగనున్న రాజ్యాంగ హక్కుల సాధన సభకు జిల్లాలోని మాలలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసుమల్ల సుందర్రావు, జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి ఆధ్వర్యంలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించి సమన్వయ కమిటీని నియమించారు.ఈ కమిటీకి కన్వీనర్లుగా శనగ ప్రభాకర్, దారా చిరంజీవి, సభ్యులుగా ఏడెల్లి గణపతి,జెట్టి మోహన్, మద్దేటి జయ, పుట్టి శ్రీను లను నియమించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఏడేళ్ల గణపతి, జిల్లా నాయకులు జెట్టి మోహన్, దారా చిరంజీవి, మద్దేటి జయ,పుట్టి శ్రీను, చర్ల మండల అధ్యక్షులు తోటమళ్ళ గోపాలరావు, ఇల్లందు మండల అధ్యక్షులు గుర్రం బిక్షపతి, జిల్లా యూత్ నాయకులు వాసుమల్ల గౌతం,గొర్రుముచ్చు సుధాకర్, చెట్టి కమలాకర్, గుర్రం చెన్నయ్య, గోలి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సౌమ్యనాథ స్వామినీ దర్శించుకున్న క్షేత్రీయ కార్పొరేషన్ చైర్మన్ కనకరాజు





నందలూరు నవంబర్ 9,(ఎల్లో సింగం ప్రతినిధి)

జనసేన పార్టీ పీ.ఏ.సీ సభ్యులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్షత్రియ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కనకరాజు సూరి టీడీపీ నాయకులు గంటా గోపి ఆహ్వానం మేరకు నందలూరులోని ప్రసిద్ధ చెందిన శ్రీ సౌమ్యనాథ స్వామి దేవాలయాన్ని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా దేవాలయ పరిసరాల్లో జనసేన,టీడీపీ,ఎన్డీఏ కార్యకర్తలు కలిసి సూరికి ఘన స్వాగతం పలికారు.స్థానిక నాయకులు పూలమాలలు వేసి సన్మానించారు.స్వామి వారిని దర్శించుకున్న అనంతరం కనకరాజు సూరి భక్తుల అభ్యున్నతి,రాష్ట్ర శ్రేయస్సు కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.స్థానిక ప్రజలు,కార్యకర్తలు ఆయనను కలుసుకోవడానికి విరివిగా తరలి వచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గంటా గోపి, రాజంపేట అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యెద్దల విజయసాగర్,భూశెట్టి వెంకట సుబ్బయ్య,జంగిటి సుబ్బయ్య, అలాగే జనసేన నాయకులు కొట్టే శ్రీహరి,అరుణ్ పాండే, ఉల్లి ఉపేంద్ర,డాల,భాస్కర్, శ్రీహరి,రత్నం,రాము సార్, రమేష్,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు సామరెల్లి విద్యార్థినులు ఎంపిక



సీతంపేట నవంబర్ 9 (ఎల్లోసింగం)

జన జాతీయ గౌరవ దివాస్ కా ర్యక్రమాన్ని పురస్కరించుకొని ఐటిడిఎజిల్లాస్థాయిలో సీతంపేటలో జరిగినఫైనల్ క్రీడా పోటీల్లో సామరెల్లి గిరిజనబాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలోతొమ్మిదో తరగతి చదువుతున్నవిద్యార్థినులు నిమ్మక నందిని, బిడ్డకభాగ్య రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకుఎంపికయ్యారు.విశాఖపట్టణంలో రాష్ట్రస్థాయి పోటీలు సోమవారంజరగనున్నాయి. జాతీయ స్థాయి క్రీడల్లోఎంపిక కావాలని ఐటిడిఏ పిఒస్వప్నిల్ జగన్నాథ్, డిడి అన్నదొర, డిప్యూటీ డిఇఒ రామ్మోహన్ రావు, ప్రధానోపాధ్యాయులు ఆరికభాస్కరరావు అభినందిస్తూ ఆకాంక్షించారు.

# సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ వాహనాలకు దరఖాస్తుల ఆహ్వానం

రాజమహేంద్రవరం , ఎల్లో సింగం

తూర్పు గోదావరి జిల్లాలోని సఫాయి కర్మచారి వృత్తిలో ఉన్న నిరుద్యోగ యువతకు ఎన్ఎస్కెఎఫ్ఎసీ (%చీూఖఖీణజ%) పథకంలో భాగంగా సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ వాహనాలను సబ్సిడీపై మంజూరు చేయడానికి దరఖాస్తులు కోరుతున్నట్లు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా షెడ్యూల్ కులాల సహకార సంఘం లిమిటెడ్ కార్యనిర్వాహక సంచాలకులు శ్రీమతి జె. సత్యవతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి మరియు అర్హత కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులను తూర్పు గోదావరి జిల్లా ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయం, ప్రగతి భవన్, జనరల్ ఆసుపత్రి ఎదురుగా, కాకినాడ అనే చిరునామాకు పోస్టులో లేదా వ్యక్తిగతంగా సమర్పించవచ్చని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్: 62818-17023 నంబరును సంప్రదించాలని సూచించారు.

# వడ్డెర సంఘం కొత్త కమిటీ బాధ్యతలు స్వీకరించిన నాయకులు

### శ్రీకాళహస్తి వడ్డెర సంఘానికి అధ్యక్షుడిగా చంద్రగిరి చంగల రాయులు, ప్రధాన కార్యదర్శిగా తమ్మిశెట్టి రవీంద్ర నియామకం



శ్రీకాళహస్తి (ఎల్లో సింగం)
తిరుపతి జిల్లా వడ్డెర సంఘం ఆధ్వర్యంలో, రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షులు మరియు మాజీ వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ దేవర్ల మురళి నాయకత్వంలో ఈరోజు సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గానికి సంబంధించిన వడ్డెర కుల సంఘం నూతన పదవుల నియామకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రగిరి చంగల రాయులు అధ్యక్షుడిగా, తమ్మిశెట్టి రవీంద్ర ప్రధాన కార్యదర్శిగా, అలాగే ఉపాధ్యక్షులుగా మరియు ఇతర బాధ్యతల్లో పలువురిని నియమించారు. రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షులు దేవర్ల మురళి మాట్లాడుతూ వడ్డెర సమాజం అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. యువతలో విద్యాపట్ల ఆసక్తి పెంపొందించి, ప్రభుత్వ పథకాల ద్వారా ఉపాధి అవకాశాలను సాధించాలన్నారు. వడ్డెర సమాజానికి ఉన్న చరిత్ర గర్వకారణమని, ఆ గౌరవాన్ని కాపాడటం మనందరి బాధ్యత అని అన్నారు. ప్రధాన కార్యదర్శి తమ్మిశెట్టి రవీంద్ర గారు మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, వడ్డెర సమాజానికి అంకిత భావంతో సేవలు అందిస్తానని తెలిపారు. సమాజంలోని వెనుకబడిన కుటుంబాలకు విద్య, వైద్య, ఉపాధి రంగాల్లో సహాయం అందించేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తానని హామీ ఇచ్చారు.అలాగే గ్రామ స్థాయిలో వడ్డెర సంఘ కమిటీలను బలోపేతం చేసి, సమాజ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే దిశగా పనిచేస్తామని పేర్కొన్నారు. యువతలో ఐక్యత, అవగాహన, సేవా భావం పెంపొందించడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘ నాయకులు, చల్ల గంగరాజు, సభ్యులు, మహిళా ప్రతినిధులు, యువ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూతన కమిటీకి పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమం సఫలమవ్వడంలో స్థానిక నాయకులు కీలక పాత్ర పోషించారు.

# తిరుమలలో ఎఫ్ఎంఎస్ కార్మికుల వద్ద డ్యూటీ సమయంలో సెల్ ఫోన్ తీసుకోవడం ఆపాలి!

### సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టి. సుబ్రహ్మణ్యం డిమాండ్!

తిరుపతి (ఎల్లో సింగం)
తిరుమలలో ఎఫ్ఎంఎస్ విభాగంలో ఈస్ట్, నార్త్, 6 వ ప్యాకేజీలలో పనిచేస్తున్న కార్మికుల నుండి డ్యూటీ సమయంలో సెల్ ఫోన్లు తీసుకోవడం ఆపాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టి. సుబ్రమణ్యం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రతిరోజు కార్మికులు డ్యూటీ ఎక్కేటప్పుడు సెల్ ఫోన్లు చూసుకుంటూ, డ్యూటీ దిగగానే ఇస్తున్నారని, ఈ పద్ధతి కార్మికులను అవమానించడమేనని, వారి హక్కులను హరించడమేనని అన్నారు. భక్తులు రూములు బుక్ చేసుకున్నప్పుడు గతంలో 24 గంటలు సమయం ఉండేదని, ఇప్పుడు ఆన్లైన్ పద్ధతిలో రూములు బుక్ చేసుకునే పద్ధతి ప్రవేశ పెట్టడం వల్ల ఒక్క రూమును రోజుకు రెండు సార్లు బుకింగ్ అవుతున్నాయని అన్నారు. ఆన్లైన్ బుకింగ్ పద్ధతి వల్ల రూములను పలుమార్లు క్లీనింగ్ చేసే పరిస్థితి వస్తుందన్నారు. రోజుకు గతం కన్నా ఎక్కువసార్లు రూములు బుక్ చేసుకోవడం వల్ల, ఖాళీ చేసిన రూములను శుభ్రం చేసే భారం కార్మికులపై పడుతుందన్నారు. అందువల్ల కార్మికుల్ని మరింత పనిచేయించుకోవడానికి సెల్ ఫోన్లు వర్కర్ల నుండి తీసుకుంటున్నారని విమర్శించారు. సరిపడా కార్మికుల లేకపోవడం వల్ల, అదనపు భారం కార్మికులపై పడుతుందన్నారు. పని భారాన్ని తగ్గించడానికి అదనంగా కార్మికులను నియమించాలని పేర్కొన్నారు. కార్మికుల నుండి సెల్ ఫోన్లు డ్యూటీ సమయంలో తీసుకోకుండా తగు చర్యలు తీసుకోవాలని టీటీడీ యాజమాన్యాన్ని టి సుబ్రమణ్యం కోరారు.టి సుబ్రమణ్యం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి

# హెుళగుంద కు ఆలూరు ఎమ్మెల్యే బూసినే విరుపాక్షి రాక



హెూళగుంద ఎల్లో సింగం న్యూస్
నేడు హెూళగుంద కు ఆలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే బుసిని విరుపాక్షి వస్తున్నారని వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ షఫీఉల్ల తెలిపారు ఈ సందర్భంగా ఆదివారం వారు మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రవేటికరణ చేయకూడదు అని హెుళగుంద మండల కేంద్రంలో బస్టాండ్ లో కోటి సంతకాల రచ్చబండ కార్యక్రమానికి విజయవంతం చేయాలని వారు కోరారుఈ కార్యక్రమం పార్టీలకు అతీతంగా ఉంటుందని ప్రతి ఒక్కరూ కార్యక్రమంలో పాల్గొనాలని వారు తెలిపారు జడ్పీటీసీ, ఎంపీపీ, సర్పంచ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు,జిల్లా ఉపాధ్యక్షులు,తాలూకా కార్యవర్గ సభ్యులు, మండల కార్యవర్గ సభ్యులు,వైస్ ఎంపీపీ లు ఎంపీటీసీ లు, కో కన్వీనర్, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, బి వి ఆర్ అభిమానులు పాల్గొన్నాలని వారు కోరారు

# 20 ఏళ్లుగా నిరుపయోగంగా ప్రభుత్వ భవనం

### -రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కోసం నిర్మించిన భవనం మూత - శిథిలమవుతున్న ఆస్తిని పునరుద్ధరించాలని స్థానికుల డిమాండ్

చిట్వేల్, ఎల్లో సింగం ప్రతినిధి
చిట్వేల్ మండలంలో ప్రభుత్వ నిధులతో సుమారు 20 ఏళ్ల క్రితం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ) కోసం ప్రత్యేకంగా నిర్మించిన భవనం ఇప్పటికీ నిరుపయోగంగానే ఉంది. ఈ సుదీర్ఘ కాలంలో ఒక్క రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కూడా ఈ భవనాన్ని వినియోగించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది.తాత్కాలిక వినియోగం:ఈ భవనాన్ని కొద్దికాలం పాటు గ్రామ రెవెన్యూ అధికారులు మాత్రమే అనధికారికంగా ఉపయోగించారు. ఆ తర్వాత భవనం పూర్తిగా మూసివేయబడింది శిథిలావస్థ: ప్రస్తుతం ఈ భవనం శిథిలావస్థకు చేరుకుంటుంది. ప్రభుత్వ ఆస్తి వృథాగా పోతుండటంపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో, ఆదివారం నాడు స్థానిక ప్రజలు స్పందిస్తూ, నిరుపయోగంగా ఉన్న ఈ భవనాన్ని అధికారులు తక్షణమే పునరుద్ధరించాలని కోరారు. ఆ భవనాన్ని రెవెన్యూ కార్యకలాపాల కోసమైనా, లేదా ఇతర అత్యవసర ప్రభుత్వ అవసరాల కోసమైనా వినియోగించాలని వారు డిమాండ్



చేశారు.ప్రభుత్వ నిధులు వృథా కాకుండా, ప్రజల సౌకర్యార్థం ఈ భవనానికి వెంటనే మరమ్మతులు చేసి, వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

# మిథత్ సుల్తానా ను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య



కంచికచర్ల : ఎల్లో సింగం రిపోర్టార్
మండలం లో పరిటాల గ్రామంలో షేక్ మొహమ్మద్ కుమార్తె షేక్ మిథత్ సుల్తానా హఖిఖా వేడుకకు కూటమినేతలతో కలిసి హాజరైన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య . ఈ మేరకు వారి కుటుంబ సభ్యులతో కలిసి మిథత్ సుల్తానా ను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# పిహెచ్సీని పరిశీలించిన ట్రైనీ కలెక్టర్లు




ఎల్లో సింగం హెుళగుంద
మండల కేంద్రమైన హెుళగుంద లోని స్తానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆదివారం ట్రైనీ కలెక్టర్లు పరిశీలించారు ఈ సందర్భంగా ఆదివారం శిక్షణ నిమిత్తంహెుళగుందకు వచ్చి ఇక్కడే బస చేసిన అరుగురు ట్రైనీ కలెక్టర్లు శివంసింగ్ (ఉత్తరప్రదేశ్), శివాని(ఉత్తరప్రదేశ్), శివజేందరణ్ (తమిళ నాడు), మైఖెల్ (కేరళ), నిధియా(కేరళ), ఆల్ఫ్రెడ్ (కేరళ)లు ఆదివారం పిహెచ్సీ తిరుగుతూ ఆస్పత్రిలోనీ నదుపాయాలు, రోగులకు అందిస్తున్న వైద్య సేవల వివరాలు అడిగి తెలుసుకున్నారు నమస్యలు, మందులు, అత్యవసర చికిత్సలు, అంబులెన్స్ సౌకర్యం, రోగుల వ్యవహార శైలీ ఇలా అనేక విషయాల గురించి డాక్టర్లు రాధ, భరత్లను అడిగి తెలుసుకున్నారు. హెుళగుంద మండలం నీతి అయోగ్ ఆస్పిరేషన్ బ్లాక్లో ఉన్నందున కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను వాడుకోవాలని ట్రైనీ కలెక్టర్లు డాక్టర్లకు సూచించినట్లు సిబ్బంది తెలిపారు. అలాగే సిబ్బంది కొరతను వారి దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. దాదావు గంటకు పైగా ట్రైనీ కలెక్టర్లు పిహెచ్సీలో ఉండి అనేక అంశాలకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ విజయ లలిత, సర్పంచ్ చలవాది రంగమ్మ, మేజర్ గ్రామ పంచాయతీ సెక్రటరి రాజశేఖరౌడ్, ఆస్పిరేషనల్ బ్లాక్ రవిశంకర్, వైఎస్సార్సీపీ నాయకులు వంపావతి తదితరులు పాల్గొన్నారు

# నూతన వధువును ఆశీర్వదించిన ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య .



రాజమహేంద్రవరం : ఎల్లో సింగం రిపోర్టార్
శనివారం నాడు రాజమహేంద్రవరం జేఎన్ రోడ్డు నందు ఎస్.వి ఫంక్షన్ హాల్ నందు నందిగామ సబ్ డివిజనల్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అల్లు బాలగంగాధర్ తిలక్ కుమార్తె వివాహ వేడుకకు నియోజకవర్గ కూటమి నేతలతో కలిసి హాజరైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య . ఈ మేరకు వారి కుటుంబ సభ్యులతో కలిసి నూతన వధువు జ్ఞాన ప్రసూనా ను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఏరియా హాస్పిటల్ చైర్మన్ వేపూరు నాగేశ్వరరావు పాల్గొనడం జరిగింది

# సెక్షన్ 30 కేవలం జిందాల్ నిర్వాసితుల కోసమేనా..?

### ప్రజలకు పనిచేయాల్సిన ప్రభుత్వము, పోలీసులు జిందాల్ కి ఎందుకు బానిసలు గా వ్యవహరిస్తున్నారు:

### నిర్వాసితుల ఆగ్రహం - న్యాయస్థానంలో గెలుపు మాదే: నిర్వాసితుల ధీమా



విజయనగరం, ఎల్లో సింగం

జిందాల్ నిర్వాసితుల నిరసన కార్యక్రమం 143వ రోజుకు చేరుకుంది. సర్వం కోల్పోయి నిరాహార దీక్షలు చేస్తున్న నిర్వాసితులు సెక్షన్ 30 పేరు తో తమని అణగదొక్కుతున్న పోలిసుల పై మండిపడ్డారు. ప్రజలకు అణువణువునా ఇబ్బంది కలిగించే చోట్ల మీటింగులు, ర్యాలీలు జరుగుతున్నా ఎవరూ ఆపడం లేదు,కాని జిందాల్ బాధితులు తమ న్యాయం కోసం శాంతియుతంగా పోరాడటానికి పోలీసుల నుండి అనుమతులు ఇవ్వడం లేదు అని ఆవేదన వ్యక్తం చేసారు. "సెక్షన్ 30" అనే పేరుతో పోలీసు శాఖ నిరసనలకు అనుమతి నిరాకరించడం ప్రజాస్వామ్యానికి అవమానం అని నిర్వాసితులు మండిపడుతున్నారు. శృంగవరపుకోట లోనే పార్టీలు, సంఘాలు, రాజకీయ నేతలు మీటింగులు, ర్యాలీలు చేస్తే కళ్ళు మూసుకుంటారు%ొ% కాని మేము న్యాయం అడిగితే మాత్రం సెక్షన్ 30 చూపించి మమ్మల్ని అణగదొక్కుతున్నారు. ఈ సెక్షన్ జిందాల్ నిర్వాసితుల కోసమేనా?" అని ప్రశ్నించారు.ప్రజల రక్షణకే ఉండాల్సిన పోలీసు శాఖ, ఇప్పుడు కార్పొరేట్ కంపెనీల బానిసలుగా మారిందా అనే ప్రశ్నలు నిర్వాసితుల నోట వినిపిస్తున్నాయి. ప్రభుత్వం మరియు పోలీసులు ప్రజల కోసం కాకుండా జిందాల్ కంపెనీ ప్రయోజనాల కోసం పనిచేస్తున్నారని మండిపడ్డారు.నిర్వాసితులు తమకి R&R ప్యాకేజీలో చెప్పినట్లు ఇళ్లు, ఉద్యోగాలు, వన్‌టైమ్ గ్రాంట్‌లు, రోడ్లు, విద్యుత్, కమ్యూనిటీ సెంటర్ వంటి సౌకర్యాలు ఇవ్వకుండా మోసం చేశారని అన్నారు. కంపెనీ వాటాలు ఇస్తామని నమ్మబలికి ఇప్పుడు వెనక్కి తగ్గారని తీవ్రంగా మండిపడ్డారు."ప్రభుత్వం, పోలీసులు ప్రజల కోసమేనా లేక కంపెనీల కోసమేనా? మేము న్యాయం అడిగితే మమ్మల్ని నిర్బంధించటం ప్రజాస్వామ్యానికి ద్రోహం!" అని ఆగ్రహం వ్యక్తం చేసారు.నిర్వాసితులు హెచ్చరిస్తూ ు "మా భూములు మాకు ఇచ్చే వరకూ మా నిరాహార దీక్షలు కొనసాగుతాయి. మా ప్రాణాలు పోయినా భూములు వదిలేది లేదు. ఈ పోరాటం చివరికి మేమే గెలుస్తాము, న్యాయస్థానంలో మాకు న్యాయం తప్పక దక్కుతుంది," అని ధీటుగా తెలిపారు.

# పిజిఆర్ఎస్ అర్జీల వివరాలు మీ కోసం వెబ్ సైట్ లో నమోదు చేసుకోవచ్చు

## జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర్ రెడ్డి



బొబ్బిలి బ్యూరో సింగం ప్రతినిధి:-

పార్వతీపురం,ప్రజా సమస్యల పరిష్కార వేదిసి (పి.జి.ఆర్.ఎస్) లో అర్జీల వివరాలు మీ కోసం వెబ్ సైట్ లో నమోదు చేయవచ్చని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర్ రెడ్డి తెలిపారు. సమర్పించిన అర్జీల స్థాయిని 1100 టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అన్ని కార్యాలయాల్లో ప్రజల సమస్యలు సోమవారం స్వీకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రతి రోజూ ప్రజల నుంచి వినతులు స్వీకరించుటకు సెల్లార్ లో ప్రత్యేకంగా సెల్ ను ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు.అర్జీదారులు Meekosam.ap.gov.in వెబ్సైట్‌లో అర్జీలు నమోదు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. అర్జీల నమోదు, నమోదైన అర్జీల స్థితి, దానికి సంబంధించి సమాచారం తెలుసుకొనుటకు 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని తెలిపారు..

# బస్టాండ్‌కు దగ్గరగా చెత్త దిబ్బ ప్రజల ఆరోగ్యానికి ముప్పు



నందలూరు నవంబర్ 9 (ఎల్లో సింగం ప్రతినిధి)

నందలూరు మండలం లోని ప్రధాన బస్టాండ్ సమీపంలో కూతవేటు దూరంలోనే చెత్తను పారవేస్తూ, ఆ ప్రదేశం పూర్తిగా డంపింగ్ యార్డ్‌గా మారిపోయింది. ఈ మార్గం గుండా వెళ్తున్నా ప్రజలకి,చెత్త దిబ్బల వల్ల దుర్వాసనతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.ఈ చెత్త కారణంగా దోమలు,పందులు,దుర్వాసనలు విస్తరిస్తూ ప్రజల ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి.చెత్త కుప్పల్లో కుళ్ళిపోతున్న వ్యర్థాలు పలు రకాల వ్యాధులకు కారణమవుతుండగా,పిల్లలు, వృద్ధులు తరచుగా జ్వరాలు,చర్మ వ్యాధులతో బాధపడుతున్నారు.ప్రజలు పంచాయతీ అధికారులను వెంటనే చర్యలు తీసుకుని ఆ ప్రదేశాన్ని శుభ్రపరచాలని,చెత్త పారవేసే ప్రత్యేక ప్రదేశాన్ని గుర్తించాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రతిరోజూ వందలాది మంది ప్రయాణికులు అదే దారిలో తరచూ వెళ్తున్న ప్రభుత్వ అధికారులు,ప్రజాప్రతినిధులు కూడా ఈ దృశ్యాన్ని చూసినా కనీసం స్పందించడం లేదు.

# ఘనంగా ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్

## ఏ టీ ఏ ఆవిర్భావ దినోత్సవం



కుక్కునూరు ఎల్లో సింగం ఏలూరు

:ఆవిర్భావ దినోత్సవం నిర్వహించడం జరిగింది.కుక్కునూరు మండలం ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సోడే వెంకటనారాయణ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో టీచర్స్ పోస్ట్ లు ఆదివాసులు కు మాత్రమే కేటాయించాలని అలాగే షెడ్యూల్ ఏరియా ప్రాంతంలో ఉద్యోగ నియామకం చట్టం చేయాలనీ కూటమి ప్రభుత్వం ని కోరటం జరిగింది.ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు కారం. దారయ్య మాట్లాడుతూ షెడ్యూల్ ఏరియా ప్రాంతం లో ఆదివాసులు ఇప్పుడు ఇప్పుడేఉద్యోగ రంగంలో అభివృద్ధి చెందుతున్నారు దశలో టీచర్ పోస్ట్ లు ఏజెన్సీ కి దూరం చేయటం జరిగింది.2022 సంవత్సరంలో జీఓ:3 ని సుప్రీం కోర్టు రద్దు చేయటం జరిగింది. ఏజెన్సీ ప్రాంతం ఉన్నా నిరుద్యోగ వ్యవస్థ ఎక్కువ ఉండటం జరుగుతుంది. కూటమి ప్రభుత్వం ఆదివాసులు ను దృష్టిలో ఉంచుకొని షెడ్యూల్ ఏరియా ప్రాంతం లో జీఓ 3 ని పునర్ధరించాలని మా ఆదివాసులు కోరుచున్నాము.ఈ కార్యక్రమం నికి నాయకులు కార్యకర్తలు బంధం. వీరబాబు, శీలం. వెంకటేశ్వర్లు. బంధం ముత్యాలరావు బంధం. వెంకటేశ్వర్లు. చిదర, రాధ.మచ్చా సీత సోడే. నరేష్. వర్ష, రమేష్. మడకం. మహేష్. సోడే వెంకటేష్ ఈ కార్యక్రమనికి పాల్గొనడం జరిగింది

# స్వచ్ఛ సుందర చల్లపల్లి రథ సారధులకు

## 11 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.



చల్లపల్లి ఎల్లో సింగం న్యూస్

స్వచ్ఛ సుందర చల్లపల్లి 11వ వసంతంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భాన స్వచ్ఛ సుందర చల్లపల్లి రథసారథులు డాక్టర్ డి.ఆర్.కే ప్రసాద్ గారికి, డాక్టర్ పద్మావతి గారి దంపతులకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు.స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమంతో చల్లపల్లి గ్రామ పంచాయతీ రూపు రేఖలను మార్చి, ప్రజాహితార్ధం పాటుపడుతున్న ప్రముఖ వైద్యులు డాక్టర్ డి.ఆర్.కే ప్రసాద్ గారికి మరియు డాక్టర్ పద్మావతికి నాకృతజ్ఞతా భివందనాలు.10 సంవత్సరాల డాక్టర్ గారి దంపతుల అవిశ్రాంత కృషి, పట్టుదల చల్లపల్లి గ్రామ పంచాయతీని దేశస్థాయిలో నిలిపాయని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. స్వచ్ఛ సుందర సైనికుల సహకారంతో వారు అందిస్తున్న సేవలు నిరూపమానం.

ఎంత ఎదిగినా.......ఒదిగి ఉండాలనే సామెతకు నిలువెత్తు నిదర్శనమే స్వచ్ఛ సుందర చల్లపల్లి రథసారథులు.వారు అందిస్తున్న సేవలకు ఇటీవల డాక్టర్ డి.ఆర్.కె ప్రసాద్ గారికి రెడ్ క్రాస్ సంస్థకు జిల్లా చైర్మన్ గా ఎన్నిక కావడం నాకు సంతోషాన్ని ఇచ్చింది. వారి సేవలు జిల్లా స్థాయిలో విస్తృతం కావడానికి రెడ్ క్రాస్ సంస్థ దోహదపడుతుందని కోరుకుంటున్నాను.వైద్య సేవలు అందిస్తూ,...... చల్లపల్లి పంచాయతీకి దేశస్థాయిలో గుర్తింపు పొందడానికి తన సేవలు వినియోగించిన డాక్టర్ గారి దంపతులు........ భవిష్యత్తులో కృష్ణా జిల్లా రెడ్ క్రాస్ సంస్థను ముందుకు అవిశ్రాంతంగా నడిపిస్తారని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాను.అలాగే స్వచ్ఛ సుందర చల్లపల్లి సైనికులకు, సహకారం అందిస్తున్న దాతలకు మరియు ప్రత్యక్షంగా...... పరోక్షంగా స్వచ్ఛ సుందర చల్లపల్లికి తోడ్పాటున అందిస్తున్న ప్రతి ఒక్కరికీ ఇవే నా హృదయ పూర్వక 11వ వార్షికోత్సవ శుభాభినందనలు, ధన్యవాదాలు.

# దస్తగిరి నారాయణ తపోవన

## అభయాంజనేయ స్వామి ఆశ్రమంలో ప్రత్యేక పూజలు



చిట్వేలి ఎల్లో సింగం ప్రతినిధి

చిట్వేల్ మండలం లో రాపూర్ రోడ్డులో తిమ్మాయపాలెం క్రాస్ వద్ద ఉన్న శ్రీశ్రీశ్రీ దస్తగిరి నారాయణ తపోవన అభయాంజనేయ స్వామి ఆశ్రమంలో రేపు (సోమవారం) మూడవ కార్తీకమాసం సందర్భంగా విశేష పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ నున్నాయి.ఈ సందర్భం గాస్వామివారికి అభిషేకం, అలంకరణ, ఆరతి వంటి పూజా కార్యక్రమాలు ఉదయం గంటల నుంచే ఘనంగా జరుగనున్నాయి. మధ్యాహ్నం వేళలో భారీ ఎత్తున అన్నప్రసాద వితరణ కార్యక్రమం కూడా నిర్వహించబడనున్నదని ఆలయ వర్గాలు తెలిపాయి. ఈ పవిత్ర సందర్భంలో భక్తులు సమూహాలుగా విచ్చేసి స్వామివారిని దర్శించుకొని, పూజా కార్యక్రమాలలో పాల్గొని, మధ్యాహ్నం అన్నప్రసాదాన్ని స్వీకరించి ఆధ్యాత్మిక పరమానందాన్ని పొందవలసిందిగా ఆలయ పీఠాధిపతి నాగేశ్వరమ్మ గారు మరియు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు భక్తులందరికీ ఆహ్వానం పలికారు.భక్తజనసంచారం ఎక్కువగా ఉండనున్నందున, ఆలయ పరిసర ప్రాంతాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని నిర్వాహకులు తెలిపారు.



తిరుపతి ( ఎల్లో సింగం)

ఆదివారం తిరుపతి వాసులచే ఒక కొత్త సినిమా ఆఫ్ డే లీవ్ తీయడం జరిగింది ఆ సినిమా ఈరోజు రిలీజ్ చేయడం జరిగింది ఈ మూవీ రిలీజ్ కార్యక్రమంగా చదలవడా క్రిష్ణమూర్తి గ్రూప్ థియేటర్స్ అధినేత మరియు బీసీ సెల్ నాయకులు జగన్నాథం వారాహి డెవలపర్స్ బాబ్జి మరియు నటీనటులు హీరో లోకేష్ ఆగేరి హీరోయిన్ హారిక రాయచోటి సాయి డాన్ గణేష్ సునంద భాను ప్రియా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగినది

# ప్రతి ఇంట స్వదేశీ వస్తువులు - బీజేపీ పిలుపు

**రాజంపేటఎల్లో సింగం**



దేశంలో స్వావలంబనను పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న 'ఆత్మనిర్భర్ భారత్' కార్యక్రమానికి అనుగుణంగా భారతీయ జనతా పార్టీ రాజంపేట అసెంబ్లీ కో కన్వీనర్ డాక్టర్ అరిగే రాంప్రసాద్ స్వగృహం నందు బీజేపీ నాయకులు, కార్యకర్తలు "ప్రతి ఇంట స్వదేశీ వస్తువులు" ఉద్యమానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ %-% విదేశీ వస్తువుల బదులు భారతీయంగా తయారైన ఉత్పత్తులను వినియోగించాలని, దీని ద్వారా దేశీయ పరిశ్రమలు, చిన్న వ్యాపారులు, కూలీలు బలోపేతం అవుతారని తెలిపారు.మన దేశంలో తయారైన వస్తువులు ఉపయోగించడం అంటే కేవలం దేశభక్తి మాత్రమే కాదు, ఆర్థిక స్వావలంబనకు దారి తీసే మార్గం కూడా" అని బీజేపీ ప్రతినిధులు పేర్కొన్నారు.స్వదేశీని వాడండి దేశాన్ని బలపరచండి అనే నినాదంతో బీజేపీ ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తోంది అని తెలిపారు.పార్టీ నాయకులు ,కార్యకర్తలు నందలూరు మండలంలో పలు పంచాయతీల్లో స్వదేశీ ఉత్పత్తుల ప్రదర్శన నిర్వహించి,ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామీణ స్థాయిలోనూ ఈ కార్యక్రమాన్ని విస్తరించాలనే నిర్ణయం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షుడు షబ్బీర్ అహ్మద్, నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ, రాష్ట్ర దళిత మోర్చ రమణయ్య ,జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణ యాదవ్,జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ వితలాచార్య స్వామి,మాజీ మండల అధ్యక్షుడు ఆంధ్ర శివారెడ్డి,తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు పఠాన్ మహర్ ఖాన్,మండల ఉపాధ్యక్షుడు సివి,సుబ్బయ్య, మండెం నాగేంద్ర,ప్రధాన కార్యదర్శులు రాజబోయిన మహేష్, కొండపల్లి గంగయ్య,బీజేపీ పార్టీ యువనాయకులు వీరబల్లి జయకుమార్ రెడ్డి,రాచూరి మురళి,తదితరులు పాల్గొనడం జరిగినది.

# జిడికే ఓసి-5 ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన బేస్ వర్క్ షాప్

## ప్రారంభించిన సింగరేణి సి అండ్ ఎండి బలరాం నాయక్. ఐఆర్ఎస్.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం**

కొత్తగూడెం హెడ్ ఆఫీస్. సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ యన్ బలరామ్ (ఐఆర్ఎస్) రామగుండం 1 ఏరియా లోని జీడికే ఓసి 5 ఉపరితల గనిని సందర్శించారు. ఈ సందర్భంగా వారికి జియం ఆర్జీ.1 లలిత్ కుమార్ వారికి స్వాగతం తెలియజేసి శాలువాతో సన్మానం చేసి పూల బోకే అందజేశారు ఈ సందర్భంగా చైర్మన్ మొదట ఓసి-5 వ్యూ పాయింట్ వద్ద క్వారీ ఆపరేషన్ లపై అధికారులతో ఓసి 5, ప్రాజెక్ట్ ఆఫీసర్, మేనేజర్ లతో ఉత్పత్తి, ఉత్పాదకత మరియు ఓబి రిమూవల్ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

జిడికే ఓసీ 5 ఎక్స్టర్నల్ డంప్ పైన 120 మీటర్ల ఎత్తులో సింగరేణి యాజమాన్యం పర్యావరణ పరిరక్షణలో భాగంగా చేపట్టిన మొక్కలను పరిశీలించి నూతనంగా మొక్కలు నాటడం జరిగినది. అదేవిధంగా జిడికే ఓసి-5 ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన బేస్ వర్క్ షాప్ ను ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి శిలఫలకం ఆవిష్కరించి రిబ్బన్ కత్తిరించి బేస్ వర్క్ షాప్ ను ప్రారంభించడం జరిగినది.రామగుండం-1 ఏరియాలోని కార్మిక కాలనీలు మరియు క్వార్టర్ల స్థితిగతులను ప్రత్యక్షంగా పరిశీలించడం జరిగింది. అక్కడి ఉద్యోగులతో క్వార్టర్లలో మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని స్థానిక యాజమాన్యానికి మరియు సివిల్ విభాగం ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రామగుండం-1 ఏరియా పర్యటన సందర్భంగా,



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సింగరేణి సామాజిక బాధ్యత నిధులతో కొనసాగుతున్న అభివృద్ధి మరియు సుందరీకరణ పనులను ప్రత్యక్షంగా పరిశీలించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఇఅండ్ యం తిరుమల్ రావు , ఆర్జీ.1 జియం శ్రీ లలిత్ కుమార్, ఆర్జీ.2 జియం బండి వెంకటయ్య, శ్రీరాంపూర్ జియం శ్రీనివాస్, సివిల్ జయం వెంకటేశ్వర్లు, ఏరియా ఇంజనీర్ రాంమోహన్ రావు, యస్. ఓ టు జియం చంద్రశేఖర్, ఓసి-5 ప్రాజెక్ట్ ఆఫేసర్ రమేష్, డిజియం పారేస్ట్ కర్ణ, డిజియం సివిల్ వర ప్రసాద్, ఓసి-5 ప్రాజెక్ట్ ఇంజనీర్ పి.రమేష్, ఎఐటియుసి నాయకులు మడ్డి ఎల్లయ్య, ప్రభుదాస్, ఓసి-5 ఓబీ కాంట్రాక్టర్ నిఖిల్, యూనియన్ నాయకులు, అధికారులు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సాధ్యం పార్టీ బలంతోనే - కార్యకర్తలే పార్టీ పటిష్టతకు పునాది

## అరకు పార్లమెంట్ అధ్యక్షులు, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

**సీతంపేట నవంబర్ 9(ఎల్లో సింగం)**



పార్టీ బలపర్చడమే తమ ప్రధాన లక్ష్యమని మాజీ మంత్రి, అరకు పార్లమెంట్ అధ్యక్షులు, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు.పాలకొండ నియోజకవర్గం వీరఘట్టం మండల కేంద్రంలో ఆదివారం నియోజకవర్గ ఇంచార్జ్ పడాల భూదేవి అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ సంస్థాగత ఎన్నికల కమిటీ సమావేశంలో ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ %-% పార్టీ బలపడితేనే అభివృద్ధి సాధ్యమవుతుందని, కార్యకర్తల కృషి ద్వారానే పార్టీ పటిష్టత సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. పార్టీ కోసం శ్రమించిన, నిబద్ధతతో పనిచేసిన కార్యకర్తలకే భవిష్యత్తులో ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు.ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తేనే పార్టీపై విశ్వాసం పెరుగుతుందని ఆయన తెలిపారు. గిరిజన సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పార్టీ బలపర్చడానికి ప్రతి స్థాయిలోనూ కార్యకర్తలు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.అలాగే మండల కమిటీలు, గ్రామ స్థాయి కమిటీలను ఏర్పాటు చేసి పార్టీకి పంపించాలని సూచించారు.ఈకార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు శ్రీకాకుళం జిల్లాడిసిసిబి చైర్మన్ సూర్యనారాయణ, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఖండాపు. వెంకటరమణ, మాజీ మండల అధ్యక్షులు పోరెడ్డి వెంకటరమణ,సీనియర్ మండల నాయకులు సాసుబిల్లి బుజ్జి, గజేంద్ర నాయుడు, భాస్కరావు టీడీపీ నాయకులు కర్నెన అప్పలనాయుడు, మహేష్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీ లు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పదో తరగతి, ఇంటర్‌తో ఉద్యోగావకాశాలు

**సీతంపేట నవంబర్ 9(ఎల్లో సింగం)**

బొల్లినేని మెడ్‌స్కిల్స్ ఆధ్వర్యంలో విశాఖలోని హెచ్‌పీసీఎల్ స్కిల్ డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్‌లో నిరుద్యో యువతకు ఉచిత శిక్షణ ఇచ్చి, ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నట్టు ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సీహెచ్ నాగేశ్వరరావు తెలిపారు. వైద్య రంగంలో విస్తృత ఉద్యోగావకాశాలు గల ఫ్రంట్ లైన్ హెల్త్ కేర్ గివింగ్ అసిస్టెంట్, వెల్‌నెస్ థెరపిస్ట్ కోర్సుల్లో ఈ నెల 17 నుంచి శిక్షణ ఇవ్వనున్నాశమన్నారు. ఇందుకు పదో తరగతి, ఇంటర్ పాసై, 18 నుంచి 30 ఏళ్లలోపు గల యువతీ యువకులు అర్హులన్నారు. శిక్షణతో పాటు ఉచితంగా భోజన, వసతి సదుపాయం కూడా కల్పిస్తామన్నారు. శిక్షణ అనంతరం కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. వివరాలకు ద్వారకానగర్ బస్ స్టేషన్ నందుగల తమ సంస్థను లేదా 9121999654 నెంబరును సంప్రదించాలని సూచించారు. ఆసక్తి గల యువతీ, యువకులు ఈ నెల 16లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.

# బాపట్ల ఎమ్మెల్యే కుమారుని వివాహా మహోత్సవంలో

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య..



**గుంటూరు : ఎల్లో సింగం రిపోర్టార్**

బాపట్ల శాసనసభ్యులు శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు హరికుమారి కుమారుడు రాకేష్ వర్మ వివాహ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ వేడుకలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. శనివారం రాత్రి మంగళగిరి వద్ద సీకే కన్వెన్షన్ హాల్‌లో ఈ వివాహ మహోత్సవం వైభవంగా జరిగింది. వధూవరులు రాకేష్ వర్మ, రూప నాగదేవిక ల వివాహ కార్యక్రమం సాంప్రదాయ బద్ధంగా సాగింది. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య నూతన దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించి, వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# విజయగణపతి స్వామి సేవలో తపసి మురళిరెడ్డి

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఘన సన్మానం చేసి తీర్థ ప్రసాదాలు అందజేసిన ఆలయ ధర్మకర్త పుష్ప మునిరామ్ రెడ్డి దంపతులు

**తిరుపతి (ఎల్లో సింగం)**




చంద్రగిరి నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకుడు తపసి మురళిరెడ్డి జన్మదినం సందర్భంగా విజయ గణపతి స్వామి వారిని దర్శించుకున్నారు. పత్రిక అధినేత మునిరామ్ రెడ్డి,విజయ గణపతి ఆలయ ధర్మకర్త పుష్పరెడ్డి ఆహ్వానం మేరకు తిరుచానూరులోని విజయ గణపతి స్వామి వారిని అయ్యప్ప మాలదారణతో ఉన్న మురళి రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసిన పుష్ప మునిరామ్ రెడ్డి దంపతులు ఘనంగా సన్మానం చేసి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.అనంతరం మురళి రెడ్డి మాట్లాడుతూ తిరుచానూరులోని విజయగణపతి ఆలయం ప్రశాంత వాతావరణంలో, మూడు రోడ్డుల కలయిక మధ్య విశేషంగా వెలసిన, స్వామిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.ఆలయానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మిత్రులు,తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప-ఎన్నికల్లో భాగంగా నవీన్ యాదవ్ విజయాన్ని విస్తృత ప్రచారం

## పర్యటించిన సినీ నటుడు సుమన్, చిన్న శ్రీశైలం యాదవ్, టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం**

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప-ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయాన్ని కాంక్షిస్తూ యూసఫ్ గూడ , రేహ్మత్ నగర్,సోమాజీగూడ డివిజన్ లలోని ఓటర్లతో మమేకమై వివిద కార్యక్రమాల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చిన్న శ్రీశైలం యాదవ్,సినీ నటుడు సుమన్ , ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షులు రోహిన్ రెడ్డి,టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగాసీతారాములు కలిసి విస్తృతంగా ప్రచారం చేసారు.వారితో పాటుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వికలాంగుల కాలనీలో ఘనంగా జాతీయ న్యాయ సేవల దినోత్సవం

## కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : జాతీయ న్యాయ సేవల దినోత్సవం నవంబర్ 9 సందర్బంగ ఆదివారం పాల్వంచ మండలం, వికలాంగుల కాలనీ లో న్యాయ అవగాహనా కార్యక్రమం ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిగ పాల్గొన్న కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతు సమాజంలోని బలహీన వర్గాల వారికి, దివ్యాంగులకు న్యాయ సహాయం పొందడంలో ఉన్న హక్కులు, అవకాశాలపై ప్రసంగించారు.ఆర్థిక, సామాజిక లేదా ఇతర కారణాల వల్ల న్యాయ సహాయం పొందలేని వారికి ఉచితంగా, సమర్థవంతంగా న్యాయ సేవలు అందించడమే ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. న్యాయ సేవల అధికార సంస్థల చట్టం-1987 అమలులోకి వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకుని దీనిని ప్రతి సంవత్సరం నవంబర్ 9న జరుపుకుంటారని అన్నారు.ఈ సందర్భంగ ఉచిత న్యాయ సహాయ పథకాలు, లోక్ అదాలత్, మధ్యవర్తిత్వం,పారా లీగల్ వాలంటీర్ల సేవలు, దివ్యాంగుల హక్కులు మరియు చట్టాలు (రైట్స్ ఆఫ్ పర్సన్స్ విత్ డిసేబులిటీస్ యాక్ట్ ) వంటి అంశాలపై కాలనీవాసులకు విపులంగా వివరించారు.ఆదాయ పరిమితిలో ఉన్నవారు, షెడ్యూల్డ్ కులాలు/తెగలకు చెందినవారు, మహిళలు, పిల్లలు, దివ్యాంగులు వంటి వారికి ఉచిత న్యాయ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు.




న్యాయపరమైన సమస్యలు ఏమైనా ఉంటే న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని, నిస్సహాయతతో న్యాయానికి దూరం కాకూడదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. స్పెషల్ జ్యూడిషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు మాట్లాడుతు చట్టం ముందు అందరూ సమానులేనని పేర్కొన్నారు. పేద తారతమ్యం లేకుండా అందరికీ న్యాయసేవలు అందుబాటులో ఉంటాయని అన్నారు. పేదలు ఎలాంటి ఖర్చు లేకుండా న్యాయసేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సేవలు పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, బార్ అసోసియేషన్ ఉప అధ్యక్షులు జె. గోపికృష్ణ, న్యాయవాదులు ఎర్రపాటి కృష్ణ, హరి, దేవేందర్, పారా లీగల్ వాలంటీర్స్ బి. బీక్షమయ్య, ఎం. జానకిరామ్, కె. వీరభద్రం,బి. రాజమణి, ఎ. జి. వో రమాదేవి, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం సింగరేణి మెయిన్ హాస్పిటల్‌లో సూపర్ స్పెషాలిటీ హెల్త్ క్యాంప్.

## 168 మంది రోగులకు పరీక్షలు : కార్డియాలజీ, న్యూరో, గ్యాస్ట్రో, యురాలాజీ తదితర విభాగాల్లో సేవలు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆదివారం కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్ నందు సూపర్ స్పెషాలిటీ హెల్త్ చెకప్ క్యాంప్ నిర్వహించబడింది. కార్డియాలజీ మరియు న్యూరాలజీ- నిఖిల్ హాస్పిటల్ ,హైదరాబాద్ మరియు న్యూరాలజీ, యురాలజి, గ్యాస్ట్రో ఎంట్రాలజీ -డెక్కన్ హాస్పిటల్ నిపుణ వైద్యులు ఈ క్యాంప్‌లో సేవలు అందించారు. సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు , పదవీ విరమణ చేసిన ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో ఈ క్యాంప్‌లో పాల్గొన్నారు. మొత్తం 168 మంది రోగులు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. విభాగాల వారీగా రోగుల



సంఖ్యకార్డియాలజీ :55, గ్యాస్ట్రో ఎంట్రాలజీ :21, న్యూరాలజీ:70, యూరాలజీ : 14, నెఫ్రాలజీ:08మొత్తం %శ్రీ% - 168 మంది ఈ హెల్త్ క్యాంప్‌ను చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ యన్. బలరాం ఆదేశాల మేరకు, డైరెక్టర్ (పా) గౌతమ్ పొట్రు సలహా, చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్ కుమార్ సూచనలతో ఏర్పాటు చేశారు.అడిషనల్ సీఎంవో ఉష పర్యవేక్షణలోఈ సూపర్ స్పెషాలిటీ మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సైకియాట్రిస్ట్ డా.విశ్వమేది , హెల్త్ ఆఫీసర్ డా. లలిత,డిప్యూటీ పర్సనల్ మేనేజర్ పి.బి. అవినాష్ , మెయిన్ హాస్పిటల్ వైద్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే సంక్షేమ ఫలాలను చూసి నవీన్ యాదవ్ కు ఓటేయండి.

## రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

### ఎన్నికల ప్రచారం ముగింపు సందర్భంగా బోరబండలో జరిగిన ప్రదర్శనలో పాల్గొన్న కొత్వాల.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ ఫలాలను చూసి జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓటేసి గెలిపించాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థి వి.నవీన్ యాదవ్ విజయాన్ని కాంక్షిస్తూ కొత్వాల తో పాటు పాల్వంచ, సుజాతనగర్ మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. ఎన్నికల ప్రచారం చివరి రోజు బోరబండ డివిజన్లో జరిగిన ప్రచార కార్యక్రమాల్లో కొత్వాల పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 22 నెలల కాలంలో అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ ఫలాలు అందిస్తుందన్నారు.జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ని గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య,పాల్వంచ సుజాతనగర్ మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు



కొండం వెంకన్న గౌడ్,చింతలపూడి రాజశేఖర్,రిటైర్డ్ కేటీపీఎస్ ఎడిఈ వై. వెంకటేశ్వరరావు,కాపా శ్రీనివాసరావు,ఎస్.కె అబీద్, చిమటా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

## యువ న్యాయవాది పరిటాల సంతోష్ కుమార్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

భద్రాచలం మండల లీగల్ సెల్ సర్వీస్ చైర్మన్ ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ వి శివ నాయక్ ఆదేశాల ప్రకారం యువ న్యాయవాది పరిటాల సంతోష్ కుమార్ జాతీయ న్యాయ సేవల దినోత్సవం సందర్భంగా మండలంలోని పలు గిరిజన గ్రామాలలో న్యాయ అవగాహన సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ9 నవంబర్ 1995లో లీగల్ సర్వీసెస్ అథారిటీ చట్టం అమలులో నికి వచ్చిందని ఆయన అన్నారు. ఈ చట్టం ద్వారా ఉచిత న్యాయ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవచ్చు అని గిరిజనులకు న్యాయ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కోర్టు కానిస్టేబుల్ వజవర్తి అయ్యప్ప హెడ్ కానిస్టేబుల్ చట్టు రమేష్



గోగికార్ రామలక్ష్మణ్ మద్ది లక్ష్మీనరసింహ రెడ్డి జర్నలిస్ట్ లక్ష్మణ్ కుమార్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆగిపోతున్న శ్వాసకు తన రక్తదానంతో ఊపిరి పోసిన దిలీప్

మచిలీపట్నం:: ఎలో సింగం న్యూస్



మచిలీపట్నం లోని ప్రవేటు ఆసుపత్రిలో - అనీమియా తో చికిత్స పొందుతూన్న వెంకటేశ్వరరావు అనే అత్యవసరంగా %దీ%- బ్లడ్ కావాలని వైద్యులు తెలుపగా, వారి కుటుంబసభ్యులు మన అవనిగడ్డ బ్లడ్ డోనార్స్ గ్రూప్ నిర్వాహకులను సంప్రదించారు. దీనికి స్పందించిన దిలీప్ వెంటనే మచిలీపట్నం వెళ్లి రక్తదానం చేసి ప్రాణదానం చేశారు. అత్యంత అరుదుగా లభ్యమయ్యే %దీ% - గ్రూప్ బ్లడ్ రక్తదానం చేయడం ఇది 48 వ సారి అభినందనలు దిలీప్

# లక్ష్మీ గార్డెన్స్ లో ఆర్యవైశ్య వన భోజనం మహొత్సవం

## ముఖ్య అతిథి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : కార్తీక మాస వనభోజనాలతో ఐక్యత, స్నేహభావం పెంపొందుతుందని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ లోని లక్ష్మి గార్డెన్స్, లక్ష్మిదేవిపల్లి మండలం యల్లావుల పాపారావు తోటలో ఏర్పాటు చేసిన ఆర్యవైశ్య వనసమారాధన సామూహిక వనభోజనాల కార్యక్రమాలకు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా హాజరయ్యారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు నియోజకవర్గ వ్యాప్తంగా కార్తీక మాస వనభోజన మహొత్సవాలు ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్తీక మాస వనభోజన మహొత్సవాల ద్వారా ఆధ్యాత్మిక భావాలు, సోదర భావాలు పెంపొందుతాయని, ఒకే చోట చేరి సామూహిక భోజనాలు చేయడం అభినందనీయమన్నారు. సామాజిక సేవా రంగాల్లో ఆర్యవైశ్యులు అగ్రస్థానంలో నిలిచి అందరికి ఆదర్శంగా ఉండాలన్నారు. పూర్వం నుంచి సమాజ శ్రేయస్సు కోసం వనభోజన మహొత్సవాలు ఆచారంగా నిర్వహిస్తున్నారని, ఆ ఆచారాన్ని కొనసాగిస్తున్న ఆర్యవైశ్య సంఘ సభ్యులను అభినందించి ప్రజలందరికీ కార్తీక మాస శుభాకాంక్షలు తెలిపారు.

# కొత్తగూడెం .పద్మావతి ఖని. మైన్ వికే సెవెన్. కోల్ మైన్ సందర్శన

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం



కొత్తగూడెం : సింగరేణి డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కొప్పుల వెంకటేశ్వర్లు , కొత్తగూడెం ఏరియాలోని పద్మావతి ఖని అండ్ వికే కోల్ మైన్ ను సందర్శించారు.వారు ముందుగా పద్మావతి ఖని లో జరుగుతున్న టనల్ పనులను సంబంధిత అధికారులతో సమీక్షించి ప్రతి ఒక్కరూ రక్షణతో కూడిన ఉత్పత్తి ఉత్పాదక పనులను చేయాలని సూచించారు అనంతరం వారు వికే కోల్ మైన్ వ్యూ పాయింట్ నుండి ఓపెన్ క్యాస్ట్ లో జరుగుతున్న మట్టి తొలగింపు పనులను పరిశీలించారు అనంతరం మట్టి తొలగింపు పనులు చేపడుతున్న కాంట్రాక్టర్ కు అనుకున్న సమయము లోగా బొగ్గు ఉత్పత్తి కొరకు కావలసిన మట్టి తొలగింపు పనులను పూర్తి చేసుకోవాలని, అలాగే ఓబీ డంపులలో మరియు హాలర్ రోడ్ పై తగు రక్షణ సూత్రాలను పాటిస్తూ పనులను చేయవలసిందిగా సంబంధిత అధికారులకు ఆదేశించారు. అలాగే వీకే కోల్ మైన్ కోల్ డిస్పాచ్ ఏర్పాట్ల, ప్రస్తుత స్థితిని సమీక్షించారు. ఈ సందర్శన సందర్భంగా, కొత్తగూడెం ఏరియా ఉత్పత్తి మరియు డిస్పాచ్ వివరాలను ఏరియా ఎస్ ఓ టు జిఎం జి.వి. కోటిరెడ్డి వివరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం తో పాటు పద్మావతి ఖని ఏజెంట్ రామ్ భరోస్.మహాతో, మేనేజర్ ఎం.వి.ఎన్. శ్యాం ప్రసాద్, వికే కోల్ మైన్స్ , మేనేజర్ రామచంద్ర మురళి, శోధ ఓబీ కాంట్రాక్ట్ మేనేజర్ కిషోర్ మరియు ఇతర సంబంధిత ఉన్నతాధికారులు, అధికారులు పాల్గొన్నారు.

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex,
Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in